నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 11, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




# వ్యూహాత్మకంగా కాంగ్రెస్ కమిటీలు



- ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఐదుగురికి చోటు
- ఎన్నికల్లో పార్టీ కార్యక్రమాల అమలుపై దృష్టి
- అధికారమే లక్ష్యంగా ముందుకు

ప్రభాతవార్త, సూర్యాపేట : జరగబోయే ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎఐసిసి పెద్దలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు టికెట్ల ఖరారు మొదలు ఎన్నికలకు సంబంధించి మరో 8 కమిటీలను నియమించి ప్రణాళికాబద్ధంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే టికెట్ల ఖరారుకు ప్రదేశ్ ఎన్నికల కమిటీని అభ్యర్థుల ప్రకటనకు కేంద్ర ఎన్నికల కమిటీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. సదరు కమిటీలు తమ పనుల్లో మునిగి తేలుతున్నాయి. అభ్యర్థులను ప్రకటించే విషయంలో పారదర్శకతతో పాటు ఎలాంటి విభేదాలు తలెత్తకుండా కమిటీల్లో చర్చించి నిర్ణయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఎన్నికల దృష్ట్యా ఎఐసిసి మరో 8 కమిటీలను ప్రకటించి మరి కొంత మంది కాంగ్రెస్ నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించింది. 16లో...


రైతులకు అందుబాటులో
## యూరియా
16లో...

# తడిసి మోపెడు..!



- ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన
- 3 నెలల ముందు నుంచే ఖర్చు
- రోజుకు రూ.లక్షలలో ఖర్చు
- వరుస పండుగలతో మరింత భారం

అధికారపార్టీ అభ్యర్థుల పరిస్థితి అటు మింగలేక... కక్కలేక అన్నట్లుగా మారింది. తమకు టికెట్ వచ్చిందని సంతోషించాలో...ముందస్తుగా టికెట్ల కేటాయింపుతో మూడు నెలలపాటు ఖర్చును ఎలా తట్టుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు కేటాయించడంతో అసమ్మతి బాగానే కనిపిస్తుంది. అయితే అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చుకునే బాధ్యతను అభ్యర్థుల మీదే బిఆర్ఎస్ అధిష్టానం పెట్టడం వారికి మరింత భారంగా మారింది. మూడు నెలలపాటు అందరినీ ఎలా మేనేజ్ చేయాలా అని వారు ఆందోళనకు గురవుతున్నారు.



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : మూడు నెలల ముందుగానే ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో చుక్కలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ అభ్యర్థులందరికీ రోజువారీ ఖర్చు తడిసిమోపెడు కావడమే దానికి కారణం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అధికార పార్టీ ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసింది. ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలను సిట్టింగ్‌లకే కేటాయించింది.

వివరాలు 2లో..

# పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

మట్టి గణేషుడి విగ్రహాలను పూజించాలి
మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



2లో...

# కల్మల్‌చెర్వులో ట్రాక్టర్ పల్టీ

- ఇద్దరు మహిళలు మృతి
- ట్రాక్టర్‌లో 15మంది మరో ఇద్దరి పరిస్థితి విషమం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ 11మంది

గరిడేపల్లి, ప్రభాతవార్త : గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామశివారులో ఆదివారం రాత్రి ట్రాక్టర్ పల్టీ కొట్టటంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో 15మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.



16లో...

# సినీపక్కీలో దొంగతనం

మాయమాటలతో వృద్ధురాలిని మరిపించి పుస్తెలతాడు



16లో...

# తడిసి మోపెడు..!

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గాలకు టికెట్లు ఖరారు చేయడంతో అభ్యర్థులంతా తమ నియోజకవర్గాలలో ప్రచారం మొదలు పెట్టాలని, ప్రతిరోజు ప్రజలలోనే ఉండాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అలాగే అసమ్మతి నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకునే బాధ్యత కూడా అభ్యర్థులే తీసుకోవాలని సూచించింది. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నేతలందరినీ కలుపుకుంటూ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టికెట్ ఖరారైన వారంతా క్షేత్రస్థాయికి వెళ్లి కేడర్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇందుకోసం రోజు రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నారు. నియోజకవర్గాలలో రోజువారీ షెడ్యూల్ వేసుకొని పార్టీ అనుబంధ సంఘాల నేతలు, సభ్యులతోపాటు కుల సంఘాలు, యువజన సంఘాలు, కాలనీ అసోసియేషన్లతో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతలకు భారీగానే వ్యయమవుతుంది. నగర శివార్లలోని అభ్యర్థులకు రోజుకు సగటున రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఇవేకాక కుల సంఘాలకు భూములు కేటాయించి భవనాలు నిర్మించే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు ఆలయాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. ప్రభుత్వ నిధులకే కాకుండా వారు కూడా సొంతంగా నిధులు సమకూరుస్తున్నారు. అలాగే కాలనీ అసోసియేషన్స్ కోర్కెలు తీర్చేందుకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితి దాదాపు బిఆర్ఎస్ అభ్యర్థులందరు ఎదుర్కొంటున్నారు.

### వరుస పండుగలతో మరింత భారం..

పండుగల సీజన్ మొదలు కావడంతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చులు మరింత పెరుగుతున్నాయి. వరుసగా వచ్చే కృష్ణాష్టమి, వినాయక చవితి, దసరా, దీపావళి పండుగ ఖర్చులపై లోలోన ఆందోళన చెందుతున్నారు. వినాయకచవితి పండుగకు గ్రామాలు, పట్టణప్రాంతాలలో ఇప్పటికే చందాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థులంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలు కావడంతో చందాల తీవ్రత వీరికి ఎక్కువగా ఉంది. కాలనీలు, గ్రామాలలో గణేష్ విగ్రహ కార్యక్రమాల ఏర్పాటు కోసం రూ.వేలల్లో చందాలు అడుగుతున్నారు. దీని తర్వాత ఎన్నికల కంటే ముందుగా దసరా, దీపావళి పండుగలు కూడారానుండటంతో ఖర్చులు మరింత పెరగనున్నాయి.

### అసమ్మతి నేతల బుజ్జగింపులు..

ఉమ్మడి జిల్లాలతో దాదాపు సిట్టింగ్‌లందరికీ మళ్లీ టికెట్లు ఇవ్వడంతో పార్టీ నాయకత్వంపై ద్వితీయశ్రేణి నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇందులో టికెట్ ఆశించి భంగపడిన నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది నేతలు తమ అసంతృప్తిని బయటకు వ్యక్తం చేయకుండా ఏదో సాకుతో పార్టీ కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్నారు. వీరినందరినీ దారికి తెచ్చుకోవడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. టికెట్ ఆశించి భంగపడిన సీనియర్ నేతలను కలిసి వారిని బుజ్జగించే బాధ్యతను పార్టీ అధిష్టానం అభ్యర్థులపైనే పెట్టింది. ఒకవేళ దారికి రాకుంటే తాము చూసుకుంటామని చెపుతుంది. నియోజకవర్గంలో అసమ్మతి నేతల జాబితాలను కూడా పంపాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. పార్టీ నేతల నుంచే కాకుండా నిఘావర్గాల ద్వారా కూడా బిఆర్ఎస్ అధినాయకత్వం అసమ్మతి నేతల వివరాలు సేకరించి అభ్యర్థులకు పంపి వారిని దారిలోకి తెచ్చుకోవాలని ఆదేశించింది. ఇలా పార్టీ ఆదేశాల ప్రకారం ఎప్పటికప్పుడు అసమ్మతి వివరాలు తెలుసుకొని వారిని దారిలోకి తెచ్చుకునేందుకు అభ్యర్థులు చేతినుండి భారీగానే ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది.

# పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత

ప్రభాతవార్త, సూర్యాపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న వినాయక చవితి పండుగ జరుపుకోనున్నట్లు, 27న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి సూచించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అన్నారు. మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కెనడాలో మనిషి ఒక్కరికి 3500 చెట్లు ఉంటాయని, అమెరికాలో ఒక్కొక్క ఇంటిలో 33 శాతం గార్డెనింగ్ చేసి ఉంటేనే ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఏడు శాతం గ్రీనరీ పెరిగిందన్నారు. మట్టి విగ్రహాలను వార్డుకు రెండు, మూడు ఇవ్వాలని, ఇళ్లల్లో పూజ నిమిత్తం చిన్న మట్టి విగ్రహాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డిఎస్పీ నాగభూషణం, ఆర్డీవో వీరబ్రహ్మాచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక

### - జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ,ప్రతీక అని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత (రెవెన్యూ) అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులు,టీబిసి జెఏసి నాయకులతో కలిసి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన గావించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి,శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం దోపిడి పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలా డించిందన్నారు.చాలా ధైర్యవంతురాలు ఒక బీద పేద మహిళా ఆమె పోరాట పటిమకు మహిళలకు గొప్ప గౌరవం దక్కిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహనీయుల జయంతులు వర్ధంతులు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.టీబిసి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ కనబర్చిన సాహసాలు విప్లవ్న ఎదురిస్తూ సాగిన నాటి ఆమె పోరాట స్పూర్తి తెలంగాణ సాధన ఉద్యమంలో ఇమిడి ఉందన్నారు.సబ్బండ కులాలు,మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలిచాయని హరి అశోక్‌కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,పిడి డిఆర్‌డిఏ నరేష్,హౌసింగ్ రాజేశ్వర్,సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ పరుశురాం,టీబిసి జెఏసి జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,బిసి హాస్టల్ వార్డెన్ వెంకట్‌రెడ్డి,అధికారులు,బిసి జెఏసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మకంగా కాంగ్రెస్ కమిటీలు

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే కొందరు తమకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించడం లేదని అలక పాన్పు ఎక్కిన సంగతి తెలిసిందే. పార్టీ అగ్రనాయకులు వారిని బుజ్జగించారు. ఈ నేపథ్యంలోనే మరి కొంత మంది కాంగ్రెస్ నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో 8 కమిటీలను నియమించి వాటికి చైర్మన్లు, సభ్యులను ఎంపిక చేశారు. వారంతా కేటాయించిన భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ఏ సమస్యలు ఉత్పన్నమైనా ఆయా కమిటీల సభ్యులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి. ఎన్నికల నిర్వహణ కమిటీ, మేనిఫెస్టో కమిటీ, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ, పబ్లిసిటీ కమిటీ, చార్జిషీట్, కమ్యూనికేషన్స్ కమిటీ, ట్రైనింగ్ కమిటీ, స్ట్రాటజీ కమిటీలను ఏర్పాటు చేసి చైర్మన్, సభ్యులను నియమించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఏఐసిసి పెద్దలు తీసుకున్న నిర్ణయాన్ని పార్టీ శ్రేణులు స్వాగతిస్తున్నారు. ఈ కమిటీలన్నీ ఎన్నికల్లో పార్టీని ముందుకు తీసుకుపోవడంలో ఉపయోగపడతాయంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సి ఉంటుంది. అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నీ అమలు చేస్తామని తెలియజేయాలి. రాజకీయ పక్షాలకు ఎన్నికల్లో మేనిఫెస్టో ఎంతో అవసరం. ఈ క్రమంలోనే ఏఐసిసి ఎన్నికల ప్రచారంలో మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను సమర్థవంతంగా అమలు, ప్రచారం చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఏఐసిసి పలు కార్యక్రమాల నిర్వహణకు పిలుపునిస్తుంది. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు ఈ కమిటీ కృషి చేస్తుంది. ఎన్నికల్లో పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఎంత పబ్లిసిటీ చేస్తే అంత ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశ్యంతో సదరు కమిటీని ఎన్నిక చేసినట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. దూరదృష్టితో ఆయా కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల్లో సత్ఫలితాలు సాధించేందుకు పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో పార్టీ అధికృతను నిలిపేందుకు తోడ్పడనున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులకు పలు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించారు. సూర్యాపేట నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి మేనిఫెస్టో కమిటీలో చోటు కల్పించారు. ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీలో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, మునుగోడు నియోజకవర్గానికి చెందిన రాపోలు జయప్రకాష్‌కు అవకాశం దక్కింది. శిక్షణ కమిటీలో సూర్యాపేట నుండి డాక్టర్ రవిబాబుకు, స్ట్రాటజీ కమిటీలో పాల్వాయి స్రవంతికి చోటు దక్కింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఆయా కమిటీల్లో ఐదుగురికి అవకాశం కల్పించి సముచిత ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో సీనియర్లకు, క్రియాశీలకంగా పనిచేసే వారిని గుర్తించి కమిటీల్లోకి తీసుకున్నారు. ఎన్నికల్లో పార్టీకి ప్రయోజనం కలగాలనే ఉద్దేశ్యంతో కమిటీల్లో చోటు కల్పించారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో నాయకులంతా సదరు సభ విజయవంతంపై ఫోకస్ పెట్టారు. ఈ నెల 16న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం మరుసటి రోజున భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. భారీ జనసమీకరణ చేసి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపేందుకు అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతుంది.

# మోడీ చరిష్మా ముందు ఏ కూటమి పనికి రాదు

### - మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునిగంటి వార్

**వేములవాడ, ప్రభాతవార్త:** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా ముందు ఏ కూటమి పనికి రాదని మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునుగంటి వార్ అన్నారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షుని మినీ రిసార్ట్‌లో బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ని శక్తులు అడొచ్చినా భారత దేశానికి మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అవినీతికి పాల్పడిన వాళ్లందరూ ఇండియా కూటమిలో ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్‌తో బిజెపికి ఎలాంటి సంబంధాలు లేవని అన్నారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు ఒక్క సర్పంచే దిక్కయ్యాడని అన్నారు. ఆ పార్టీకి మహారాష్ట్రలో మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ తదితరులున్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఎల్‌ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ట్రాస్మా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ పక్షాన 530 మందికి హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విషయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర సైతం ఎంతగానో ఉందని పేర్కొన్నారు.ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ పక్షాన హెల్త్ కార్డులు అందివ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యాభోధన అనేది ఒక సేవాభావం లాంటిదని, విద్యాభోధన చేస్తున్న వారందరూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్రులని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా అధ్యక్షులు రామారావు,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,భారాస ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐయిలమ్మ 38వ వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి అయిలమ్మ 38వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లేబర్ కోర్టు చౌరస్తాలో గల చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ భూస్వాములకు, దొరలకు, అగ్రకుల స్త్రీలకు వ్యతిరేకంగా తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి అయిలమ్మ అన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె అఖిల్ వర్మ, చిట్యాల మోహన్ రెడ్డి, జక్కం కవిత, పొన్నం రహిత, నూనె కనకలక్ష్మి, అరకోటి పద్మ, రజిత, రాజేశ్వరీ, సరోజన, యశోదమ్మ, పెండ్లి కుమారి, విన్నిసా బేగం, హరిదా బేగం తదితరులున్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి

చండూరు,10సెప్టెంబర్,ప్రభాతవార్త:

స్థానిక గట్టుప్పల్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటి సభ్యులు పగిళ్ల భిక్షం మాట్లాడుతూ నాడు దొర రామచంద్రారెడ్డికి వ్యతిరేకగా సాయుధ పోరాటం నడిపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. కూలీలను,రైతులను ఏకం చేసి భూపోరాటాలు నడిపారని అన్నారు.ప్రతి గ్రామంలో 25శాతం రజకులు ఉన్నా, బిసి బంధు ఒకరిద్దరికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి చేతులు దులుపుకున్నది అని అన్నారు. ప్రతి రజక కుటుంబానికి లక్ష రూపాయలు బిసిబంధు ఇవ్వాలని, ప్రతి మండలానికి ఆధునికమైన మోడల్ దోభిఘాట్‌లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల శంకర్, పగిలి సాయిబాబా, రాములు, హనుమంతు,రమేష్,కర్నాటి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

అదేవిదంగా చండూరు మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు దశరథ,దేవయ్య,ఐతరాజు మల్లేష్, పాండు, భూతరాజు వెంకన్న, సతీష్,రాజు, రవి, రాంగోపాల్,నరేష్, స్వామి,శ్రీకాంత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



# మచ్చే ఎన్నికల్లో పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం : మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య

బీబీనగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి హాట్రిక్ విజయం ఖాయమని భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భువన గిరి నియోజకవర్గంలో గత తెలంగాణ ప్రభుత్వ హాయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్శి తులౌతున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్లకే దక్కుతుందన్నారు. సిఎం కేసిఆర్ ఆశిస్సులతో మరింత అభివృద్ధి సాధించుకునేలా దిశగా ఈ ప్రాంత ప్రజలు పైళ్ల గెలుపుకు దోహదపడుతుందన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ....కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి

చింతపల్లి.10సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ పెద్దమ్మతల్లి అనుగ్రహంతో సుఖ సంతోషాలతో ఉండాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగు తుందని అన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలు, పాడి పంటలతో, అష్టైశ్వర్యా లతో ఉండేలా చూడాలని పెద్దమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నక్కమోని పరమేష్,దెంది వెంకట్‌రెడ్డి ,నక్కమోని శ్రీను,చాట యాదయ్య,చాట గిరి చాట జంగయ్య, చాట నరసింహ్మా, శివర్ల వెంకటయ్య, చాట మల్లేష్, మహేష్, నాగరాజు, లక్ష్మణ్, శివ, యాదగిరి, శ్రీశైలం, జంగయ్య, వెంకటయ్య, సత్తారి, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం


హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:



చిట్యాల ఐలమ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ అమె చిత్రపటానికి నివాళులర్పించి ఐలమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి నరేష్, మండల అధ్యక్షులు నారాయణదాసు అంజయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు పాతనబోయిన సురేష్, జూపల్లి సతీష్, అనుముల మహేష్, అనుముల తిరుమలేష్, పగిళ్ల నాగరాజు, సిద్దాంతి కృష్ణ, నాంపల్లి నరేందర్, పగిళ్ల సతీష్, పాతనబోయిన మహేష్, టేకు శ్రీను, అయితరాజు వేణు, పగిళ్ల సైదులు, సిగబట్ల మహేష్, ఖమ్మంపాటి లింగయ్య, భూతరాజు గణేష్, జూపల్లి శివకృష్ణ, అనుముల మధు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:




ఈనెల 16వ తేదీన హాలియాలోని లక్ష్మినర్సింహాగార్డెన్స్‌లో టాస్క్ వారిచే ఏర్పాటు చేసే మెగా జాబ్ ఫెయిర్‌ను సాగర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. అదివారం మెగా జాబ్ ఫెయిర్ వాల్ ఫోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మెగా జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 20 ప్రముఖ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరవుతున్నట్లు సాగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, నడ్డి బాలరాజు యాదవ్, సురభి రాంబాబు, పగిళ్ల సైదులు, సైదాచారి, కొండేటి అశోక్, నడ్డి సత్యం, అజ్గర్, జింకల ప్రసాద్, బీఅర్ఎస్‌వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలయ్మ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు స్వర్గీయ చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆమె కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆమె ఆశయ సాశన కోసం పాటుపడాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలు, చేపట్టిన అభివృద్ధి పనుల తీరును ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదంరెడ్డి, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, బిఆర్ఎస్ మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు నిరంజన్, ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం నాయకులు కానుగు బాలరాజు, మల్లేశం, బాతరాజు యాదగిరి, బాతరాజు సత్యం, కేతరాజు అచ్చయ్య, సామకూర యాదయ్య, రాజయ్య, మలిగె నర్సింహా, జంగయ్య, పక్కీరు, మలిగె బాలక్రిష్ణ, కృష్ణ, రావుల స్వామి, కేతరాజు నర్సింహా, కానుగు శేఖర్, సతీష్, మల్లేశం, బాతరాజు ధనుంజయ్య, బిఆర్ఎస్ నాయకులు తాడూరి పరమేష్, ఢిల్లీ మాదవరెడ్డి, వెంకటేశం, చెవ్వగోని మహేష్ తదితరులున్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత సరితనరేష్‌కు సన్మానం

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 10:




తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా అదివారం హాలియాలోని రెడ్డి కాలనీలో ఇటీవల నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వర్ధమాన కవయిత్రి ఓరువాల సరితనరేష్‌ను అనుముల మండలంలోని ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు అదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాంపాటి పాండరయ్య మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో విద్యార్థులకు వినూత్న రీతిలో పాఠాలు చెప్పడమే కాకుండా వారిలో సృజనాత్మకత శక్తిని పెంపొందిస్తూ , తన అభ్యుదయ రచనల ద్వారా సమకాలనీ సామాజిక అంశాలపై ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తూ బాలికల, మహిళల విద్యా వికాసానికి తనదైనశైలిలో అహర్నిశలు కృషి చేస్తున్న వర్ధమనా కవయిత్రి ఓరువాల సరితనరేష్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, కుంచం హరివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ముత్యాలమ్మ బోనాల మహోత్సవ వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో ముత్యాలమ్మ బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఊరుగింపుగా నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు సందగళ్ల సతీష్ ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, దండ హిమబిందు అరుణ్‌కుమార్, తాడూరి పరమేష్, బాల్యం చలపతి, శ్రీనివాస్‌లతో పాటు పట్టణ ప్రజలు, మహిళలు తదితరులున్నారు.



# స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి

మునగాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేరకు వరి ధాన్యానికి క్వింటాకు రూ. 3500 ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదన్నారు. యుపిఎ ప్రభుత్వంలో కొట్లాడి తెచ్చుకున్న ఉపాధి హామీ పథకానికి పూర్తిగా నిధులు తగ్గించి కూలీలకు పని దినాలు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి నేటికీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకు సంక్షేమ పథకాలు తెరపైకి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, షేక్ సైదా, రావులపెంట వెంకన్న, శంబయ్య, బత్తిని ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంబిబిఎస్ సీటు సాధించిన రంజిత్‌కు సన్మానం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలోని 22వ వార్డుకు చెందిన పిడమర్తి రంజిత్ ఎంబిబిఎస్ రెండవ విడత ఏ కేటగిరిలో సీటు సాధించడం పట్ల ఆదివారం వార్డు కౌన్సిలర్ కోట మధు ఆధ్వర్యంలో వార్డు ప్రముఖులు ఘనంగా సన్మా నించారు. భవిష్యత్‌లో బాగా చదివి మంచి పేరు ప్రతిష్టలు సాధించా లన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు కీత రామయ్య, బరపటి కోటేశ్వరరావు, ఈద నాగిరెడ్డి, గుండు శ్రీనివాస్, పిల్లుట్ల కృష్ణ, చిత్త లూరి రాజారాం, షేక్ ఇస్మాయిల్, షేక్ జాకీర్, బొద్దుపల్లి శ్రీను, శేఖర్‌రెడ్డి, శ్రీరామ్ రవి, గౌతమ్, రాచకొండ సత్యం, వంశీ, నాని, విజయ్, కరుణాకర్, తరుణ్‌రెడ్డి, ఉపేందర్, రంగయ్య, రాము, జొన్నల గడ్డ శ్రీకాంత్, చల్ల ప్రకాష్, దీపక్, సాయి, బన్నీ, పిడమర్తి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

మునగాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దేవరం వెంకటరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లా డుతూ ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగించిన వీర తెలంగాణ పోరాటంలో దున్నే వాడికే భూమి కావాలని చాకలి ఐలమ్మ ఉద్యమించిందన్నారు. ఆమె ఆశయా లను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈ నెల 17న తెలంగాణ రైతాంగ పోరాట వారోత్స వాలు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వినోద్, దేవరం శ్యాంసుందర్



రెడ్డి, బత్తిని ఉమా శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా, రావులపెంట వెంకన్న, నిడిగొండ శంబయ్య, కోదాటి రామచంద్రు, నెమ్మాది ముత్తయ్య, ఆలుగూరు రాంబాబు, ముదిరెడ్డి లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

నడిగూడెం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగించిన వీర తెలంగాణ పోరాటంలో దున్నే వాడికే భూమి కావాలని చాకలి ఐలమ్మ ఉద్యమించిందన్నారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈ నెల 17న తెలంగాణ రైతాంగ పోరాట వారోత్స వాలు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, నాయకులు కొరట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, ప్రసాద్, వీరయ్య, అనురాధ, నాగమణి, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

నడిగూడెం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని తెల్లబెల్లి గ్రామ సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్స య్య తండ్రి దేవబత్తిని జగన్నాధం మృతి చెందడం పట్ల నాయకులు సంతాపం ప్రక టించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆయన పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి తీరని లోటన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నియోజక వర్గ బిఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, నాయకులు ఎర్నేని వెంకటరత్నంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీ నారాయణ, అనంతగిరి జడ్పీటీసి కొణతం ఉమ శ్రీనివాసరెడ్డి, చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, సీపీఎం నాయకులు బుర్రి శ్రీరాములు, నాయకులు ప్రవీణ్‌కుమార్, రఫీ, కాసాని వెంకన్న, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు జగన్నాధం మృతికి సంతాపం తెలిపారు.



# బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరఖాస్తు చేసిన ఓర్సు వేలంగి రాజు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ధరఖాస్తుల స్వీకరణలో భాగంగా కోదాడకు చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ధరఖాస్తు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ఎవరూ లేరని ఇకనైనా వడ్డెర కులానికి సంబంధించిన తనకు కోదాడ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి అవకాశం ఇవ్వాలని కోరారు. కోదాడలో బిజెపి బలోపేతం కోసం తాను అహర్నిశలు ఎంతో కృషి చేశానని, జైలుకు పోయానని, తన ఆస్తులను కూడా ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, భద్రరాజు కృష్ణప్రసాద్, సత్యనారాయణ, దున్నా సతీష్, శ్రీనివాసనాయక్, చల్ల వెంకటకృష్ణ, గాదరి పుల్లారావు, బేతు శ్రీరామ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

అనంతగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము రిలే దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఈ నెల 22 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సైదులు, కొండపల్లి ఉపేందర్, నాగరాజు, సుధాకర్, జాను, రేవళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ సేవలు మరువలేనివి

మునగాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షురాలు పొలకూరి గాయత్రి సద్భావన పర్యటన సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వాగత బోర్డులు, సిమెంట్ బెంచీలు, గోసేవ, ఆలయంలో పూజలు, వృద్ధాశ్రమాల్లో చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు, అన్ని వర్గాలకు సేవలు చేకూర్చేలా భవిష్యత్‌లో ఇంకా మరిన్ని సేవలు అందించాలని కోరారు. వాసవి క్లబ్ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, జిల్లా ఫస్ట్ లేడీ వంగవేటి శ్రీలక్ష్మి, జిల్లా సెక్రటరీ వీరెల్లి సతీష్‌కుమార్, మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలిశెట్టి నవీన్, వాస శ్రీనివాస్, వంగవేటి లోకేష్, కాపర్తి మణికంఠ కుమార్, తోట రమాదేవి, అర్వపల్లి పద్మ, చక్క కిషోర్, దేవరశెట్టి శ్వేత, అర్వపల్లి రామారావు, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

అనంతగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. మండల రిపోర్టర్‌గా పనిచేస్తున్న కొత్తపల్లి ఉపేందర్ కడుపు నొప్పితో బాధపడుతుండడంతో సర్గరీ కావడ ంతో ఆదివారం ఉపేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపేందర్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న విలేకరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజెహెచ్ 143 మండల అధ్యక్షుడు నకిరేకంటి నాగేంద్రబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు, తంగెళ్లపల్లి లక్ష్మణ్, మరికంటి లక్ష్మణ్, రామకృష్ణ, నూకపంగు ఈదయ్య, బూర సత్యనారాయణ, కొలిచలం శ్రీనివాస్, నకిరేకంటి కరుణాకర్, గరిడేపల్లి మురళి, తునం సాయితేజ, వెంకటేశ్వర్లు, రాము, సతీష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక భావానంద అష్టకం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటకు చెందిన దాత మంచాల భద్రయ్య కవిత పుణ్య దంపతులు కుటుంబ సభ్యుల దాతృత్వంలో మూలమూర్తులకు పూలమాలలు అలంకరణ చేసిన అనంతరం ఆదివారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం(మఠం), పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వరనయంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. కార్యక్రమంలో బల్ల దామోదర్, మంచాల భద్రయ్య, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, కూనూరు బిక్షపతి, బెజుగం నాగభూషణం, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్‌కుమార్, బుదుమ సత్యనారాయణ, నాల్ల శేఖర్, పొన్న సంతోష్, ఆడెపు శేఖర్, కుమావత్ నిహారిక, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం, ఎక్కల దేవి సోమరాజు, సాకేత్ భార్గవ, వినయ్, నర్సింలు, చలివేదుల శ్రీహర్ష, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. మూలమూర్తులకు దాత మంచాల భద్రయ్య కవిత దంపతులు వారి కుటుంబ సభ్యులచే పూలమాలల అలంకరణ చేశారు. విద్యార్థులకు పెన్నులు, ప్రసాద వితరణ మంచాల భద్రయ్య చేతుల మీదుగా జరిగింది. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రి 7 గంటలకు హరే రామ నామ జప భజన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. చివరగా ఆయలంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పటణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

# సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వం సంక్షేమ పథకాలలో పెరిక కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పెరిక సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కోకాపేట పెరిక భవన నిర్మాణ కమిటి చైర్మన్ గట్టిక విజయ్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం నేరేడుచర్లలోని ఎస్‌కెఎస్ ఫంక్షన్ హాల్‌లో నేరేడుచర్ల పెరిక సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం, శ్రావణమాస వనభోజన మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ పెరిక కులస్తులు బిసికి చెందిన వారైనప్పటికీ కుల వృత్తి లేకపోవడంతో సంక్షేమపథకాలు అందడం లేదని, ప్రభుత్వం కుల వృత్తులు ఉన్నవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఎలాంటి కులవృత్తి లేనందున ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాజకీయాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 4 నుండి 5 ఎమ్మెల్యే స్థానాలలో టికెట్లు ఇవ్వాలని ఆయా రాజకీయ పార్టీలను కోరారు. రానున్న ఎన్నికలలో సంఘం తరుపున టికెట్లు సాధించి పోటీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వారికి సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. అనంతరం నేరేడుచర్ల పెరిక సంఘం గౌరవాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు కీత భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నని జనార్దన్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిగిడాల సైదులు, గౌరవ సలహాదారులు బొలిశెట్టి రామ్మూర్తి, అంది వెంకయ్య, కొన సత్యనారాయణ, బియ్యాల వెంకట నర్సయ్య, ఉపాధ్యక్షులు కీత కనకరావు, మల్లేపల్లి సైదులు, పిన్నెల్లి మల్లేశ్వరరావు, ఆర్లపూడి మాధవి, దొంగరి వెంకన్న, సుందరి కోటేశ్వరరావులతోపాటు ఆర్గనైజర్స్ కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో పెరిక హాస్టల్ చైర్మన్ అంగిరేకుల నాగార్జున,వనపర్తి లక్ష్మినారాయణ, ముత్తినేని శ్యాంసుందర్, దాసరి మల్లేశం, దొంగరి వెంకటేశ్వర్లు, సముద్రాల రాంబాబు, కటికం లక్ష్మినారాయణ, పత్తిపాక వేణు,బొలిశెట్టి కృష్ణయ్య, బత్తిని పరమేష్, సుందరి వీరభాస్కర్, ఆరెపూడి సత్యం, ఎగడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం హనుమాన్‌పేటలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలకు పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. సాగర్‌రోడ్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ తన కుటుంబాన్ని పాలకులు ఎంతో ఇబ్బంది పెడుతున్నప్పటికీ లెక్క చేయకుండా ఎదిరించి పోరాడి ఉద్యమాలు చేసిన ఘనత ఐలమ్మదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), వివిధ సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య, కాంతయ్య, మొండికత్తి లింగయ్య, డాక్టర్ రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతుల నాగభూషణం, రజక సంఘం నాయకులు బాసాని గిరి, దుర్గయ్య, సుధాకర్, బిసి సంఘం నాయకులు లింగయ్య, వెంకన్న, జయమ్మ, బంటు కవిత, దశరథనాయక్, కళ్యాణ్, భీమరాజు, మురళీ, రాజశేఖర్, నాగరాజు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి: ఎగ్గిడి శ్రీశైలం

ఆలేరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మహిళా ఐలమ్మ చాకలి ఆశయాలను సాధించాలని ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, మల్లేల శ్రీకాంత్, ఎగ్గిడి మల్లయ్య, అంగడి ఆంజనేయులు, వల్లపు ఉప్పలయ్య, వెంకటేష్, బాల్దే రాములు తదితరులు పాల్గొన్నారు.

# మధు యాదవ్ కుటుంబానికి పరమేష్ గౌడ్ పరామర్శ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజిక వేత్త, కార్యకర్త జెల్ల పరమేష్ గౌడ్ ఆదివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రాపోతుల మధు యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పరమేష్ గౌడ్ మాట్లాడుతూ.. సోదర సమానుడైన మధు యాదవ్ మృతి చెందడం అత్యంత బాధాకారమని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే మధు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆత్మకూర్ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా మజ్జిగ రాంబాబును, ప్రధాన కార్యదర్శిగా బండ శివాజీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు సహకరించిన పెద్దలు మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కోరే బీరయ్య, ఆత్మకూర్ మండల గొర్లకాపరుల అధ్యక్షులు కోరే బిక్షపతి, మాజీ ఉపాధ్యక్షులు మజ్జిగ నర్సయ్య, కురుమ సంఘం పెద్ద కురుమ బండ చంద్రయ్య, చిన్న కురుమ రమేష్, మజ్జిగ బీరయ్య, గొల్ల సత్తయ్య, ఉపాధ్యాయులు జట్ట రవీందర్, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ ఏకాదశి వ్రతాలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో, దేవాలయాలలో, పరిశ్రమ కాలనీలలో శ్రావణ అజ ఏకాదశి వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో అజ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, పారాయణములు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

నిడమనూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కంభంపాటి లింగయ్య కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్యగౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎలిజాల వెంకన్న, వెలిజాల యాదయ్య, కంభంపాటి కృష్ణయ్య, భాషపాక శ్రీను, భాషపాక సైదులు, వెంకన్న, చిట్టిమల్ల చంద్రయ్య, కంభంపాటి శ్రీను, యువ నాయకులు చిట్టమల్ల సైదులు, వెలిజాల కోటయ్య, ఎలిజాల మహేష్, కంభంపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

డిండి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పోల్యానాయక్‌తండాలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోల్యానాయక్‌తండకు చెందిన రామావత్ తావూర్య(60) అనే రైతు గ్రామశివారులో తన వ్యవసాయ భూమి వద్ద వ్యవసాయ మోటారు పెట్టడానికి వెళ్లి కరెంటు షాక్‌కి గురయ్యాడు.దీంతో అతన్ని ఘటన స్థలం నుండి దేవరకొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.ఈమేరకు డిండి పోలీఉసులు మృతుని కుమారుడు నరేష్ అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా చాకలి అయిలమ్మ వర్థంతి వేడుకలు

కట్టంగూర్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కట్టంగూర్‌లో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, తెలంగాణ రజక రిజర్వేషన్‌సమితి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు తెలుపుతూ మన చిరకాల వాంఛ ఐన ఎస్సీ రిజర్వేషన్ కోసం మూకుమ్మడిగా పోరాటం చేసి సాధించుకునే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర రజక కులస్తులను కోరారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు చెరుకు రామన్న, రెడ్డిపల్లి మనోహార్, రేడ్డిపల్లి స్వామి, చెరుకు సత్తయ్య, చిక్కుల లింగయ్య, చెరుకు రమేష్, చిక్కులు చింగరెడ్డిపల్లి శంకర్, కొండ్రాసి శంకర్, చెరుకు సత్యం, చెరుకు మల్లిఖార్జున్, చేరుకు సైదులు, వెంకన్న సైదులు, నర్సింహ పాల్గొన్నారు.



# ముత్యాలమ్మతల్లి అనుగ్రహం పొందాలి

### ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ.10సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని 1వ వార్డులో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని అన్నారు. నియోజక వర్గం లో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరిపై ఆ ముత్యాలమ్మతల్లి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, నక్క వెంకటేష్,నేతల వెంకటేష్,రాపోలు నిరంజన్, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా లక్ష్మీనారాయణ మహా యజ్ఞం

కట్టంగూర్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



కట్టంగూరు మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి దేవాలయంలో అజా ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తుల నామస్మరణ మధ్య స్వామివారి మహాయజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఏడాదిపాటు ప్రతి ఏకాదశి పర్వదినం రోజున లక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం నిర్వహించాలని సంకల్పించిన విషయం విదితమే. ఈమహాయజ్ఞ క్రతువులో భాగంగా స్వామివారికి షష్టమ మహాయజ్ఞాన్ని ఈరోజున నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారితో పాటు కనకదుర్గ అమ్మవారు, శ్రీచక్రానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి యాగక్రతువును ఆలయ పూజారి శ్రీరాముడు శ్రీనివాసశర్మ, రోహిత్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రచరణలు భక్తుల నామస్మరణ మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొత్త రామ్మూర్తి శోభ,బండారు యాదయ్య,నాగమ్మ, కర్నాటి శ్రీనివాస్ దంపతులు,గుడిపాటి పద్మ,సూరిశెట్టి స్రవంతి, గుండు స్వరూప, బండారు అరుణ్ కుమార్, ఇల్లందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ సమావేశాలను జయప్రదం చేయాలి

### ... వంగూరు వెంకటేశ్వర్లు

దేవరకొండ.10సెప్టెంబర్,ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఐక్యఫెడరేషన్ దేవరకొండ డివిజన్ సమావేశాలు ఈ నెల 25,26 తేదీలలో దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవన్‌లో జరుగనున్నాయని, సమావేశాలను జయప్రదం చేయాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో కరపత్రాలనుఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో కామన్ విద్యావిధానం, కెజిటూ పిజి విద్య కావాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్,పాఠశాలలు, ఇంటర్,డిగ్రీ కళాశాలల్లో ,గురుకులాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని యుఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. 25,26 తేదీలలో జరుగనున్న సమావేశాలకు రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కలమూరి పరుశురాం,పట్టణాధ్యక్షులు మొహ్మద్ సౌబన్, డిండి మండల అధ్యక్షులు మొహ్మద్ మైమూద్, దేవరకొండ మండల అధ్యక్షులు మాసారం ప్రభు, డివిజన్ నాయకులు వడిత్య రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా రాము

చింతపల్లి.10సెప్టెంబర్,ప్రభాతవార్త:

మేరు సంఘం జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులుగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పానుగంటి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తన ఎన్నికకు సహకరించిన చింతపల్లి మండల మేరు బంధువులకు రాము కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రభుత్వం తరుపున వచ్చే పథకాలను మేరు కులస్తులకు అందించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నం శేఖర్, గౌరవాధ్యక్షులు రేణికుంట్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చాత రాజేష్, త్యాళ్లపల్లి చంద్రశేఖర్, రేణికుంట్ల సుధీర్ ,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

దేవరకొండ.10సెప్టెంబర్,ప్రభాతవార్త:

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చందూరు మున్సిపాలిటీలో,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామ దేవత ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ప్రజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చందూరు మున్సిపాలిటి కేంద్రం,అంగడిపేట,బంగారిగడ్డ, దోనిపాముల, చొప్పరివారిగూడెం, ఉడతలపెల్లి గ్రామాలలోఆడపడుచులు అందంగా అలంకరించిన బోనం కుండలను నెత్తిన ఎత్తుకుని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మతల్లికి నైవేద్యం సమర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ కారింగు రామ్మూర్తి,గండూరి జనార్ధన్ కళ్లెట్ల చిన మారయ్య, సంఘపు శ్రీనివాసులు,పులకరం నాగరాజు, గంట శ్రీనివాస్, గండూరి నగేష్, గండూరి ఆంజనేయులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని సాధించాలి : జడ్పీటిసి

కట్టంగూర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



యువత స్వయం ఉపాధిని సాధించాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఆర్‌కె ఫ్లెక్సీ షాప్‌ను ప్రారంభించారు.ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ యువత తాము స్వయం ఉపాధిని పొందుతూ నలుగురికి ఉపాధి పొందేలా చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, రెడ్డిపల్లి మనోహార్, గాదెపాక కన్నయ్య, మేడి రాములు, నిర్వాహకులు నిమ్మనగోటి రమేష్, నిమ్మనగోటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నాగార్జునపు రామలింగేశ్వరచారిని ఆదివారం కోదాడ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ రామలింగేశ్వరచారి బోధనతో పాటు సామాజిక అంశాలపై నైపుణ్యం పెరిగేలా చొరవ చూపడంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు అనంతారపు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆకవరపు రవీంద్రనాథ్ ఠాగూర్, ఉద్యోజు శ్రీనివాసచారి, కొప్పోజు జ్యోతి, ఎంపిడివో విజయశ్రీ, రాగిఫణి సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు భ ద్రయ్యచారి, ఇటికాల సురేష్, వడూరి ఓంకార్, వెగ్గళరపు నర్సింహచారి, కిషోర్‌బాబు, విశ్వరూపచారి, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభ మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు వేర్వేరుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు భక్తిభావనతో నడుచుకోవాలని, భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ. 50 వేలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, నార్కెట్‌పల్లి ఎంపిపి సైదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి,



ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్ తదితరులు ఉన్నారు.

## ఐలమ్మ పోరాట తెగువ స్ఫూర్తిదాయకం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత ఐలమ్మ జీవితం, రజాకార్లపై ఆమె చూపిన పోరాట తెగువను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉరుమడ్ల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, దోపిడికి గురవుతున్న పేద ప్రజల విముక్తి కోసం పోరాడిందన్నారు. ప్రజలను చైతన్యం చేయడంతో ఆమె పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. నిజాం పాలకులు, రజాకార్ల పైశాచికత్వాలపై అలుపెరగని పోరాటం చేసిన



వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల నాయకులు లడే రాములు, గ్రామశాఖ కార్యదర్శి కోనేటి రాములు, నాయకులు విష్ణుమూర్తి, రూపని హనుమయ్య, మామిడి గణేష్, వీరమళ్ల వెంకటేష్, మామిడి విష్ణుమూర్తి, ఆనగంటి వెంకటయ్య, ఆనగంటి సైదులు, వెంకటరాములు, యాదయ్య, కొండమ్మ, నరసింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు స్ఫూర్తి మేరీ మాటి మేరా దేశ్

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**

దేశం కోసం త్యాగాలు చేసిన వీరులను స్మరించడానికి వారికి నివాళులు అర్పించి వారి స్ఫూర్తిని అందరికీ తెలిసేలా చేయడానికి దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ప్రారంభించిన "మేరా దేశ్ మేరీ మాటి" కార్యక్రమాన్ని ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య , నల్లగొండ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్‌లు స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేశ్, సీనియర్ సిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల గణేష్, నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, కోశాధికారి నల్గొండ



నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు రూపాని సతీష్, పాలకూర రమేశ్, నడింపల్లి పార్థసారథి, కొత్త మహేశ్, బిల్లకంటి శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ రెడ్డి, మునుకుంట్ల పావని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గౌరవ స్వర్ణనంది పురస్కారం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**



విశ్వకర్మ సేవా ట్రస్ట్ విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవంలో భాగంగా నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు జాతీయ లెజెండరీ స్వర్ణనంది అవార్డును అందుకున్నారు. అర్చకత్వం, వాస్తు జ్యోతిష్య రంగాలలో విశిష్ట సేవలను అందించిన వారికి అందించే పురస్కారాలలో భాగంగా ఆయనకు ఈ అవార్డుతో పాటు పౌరోహిత అర్చక రత్న పౌరోహిత సార్వభౌమ బిరుదును కూడా అందజేశారు. కరోనా సమయంలో అర్చకులను ఆదుకోవడం, జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఉత్తేజపరచడంతో పాటు, 11 గ్రామాలలో పురోహితం చేస్త దీపారాధన లేని దేవాలయాలలో పూజలు చేస్తూ మరెంతోమందిని అర్చకులుగా పురోహితులుగా తీర్చిదిద్దినందుకు గాను ఆయనను విశ్వకర్మ లెజెండరీ జాతీయ గౌరవ పురస్కారం "వాస్తు జ్యోతిష్య అర్చక పురోహిత రత్న స్వర్ణనంది అవార్డు"తో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును తనకు అందించినందుకుగాను నరసింహాచార్యులు కమిటీ సభ్యులు మాచారం గైరీశంకరాచారి, యస్. బాలబ్రహ్మాచారి మరియు ఇతర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధురాలికి నిత్యావసర సరుకులు అందజేత

**చండూరు,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరుకు చెందిన ఏలే వజ్రమ్మ అనే ఒంటరి నిరుపేద వృద్ధురాలు పూట గడవని పరిస్థితిలో ఉందని చేనేత పరిరక్షణ సేవాసమితి దృష్టికి రాగా, సమితి కోరిన వెంటనే చిలుకూరి నాగమణి, గంజి అశోక్, చెరుపల్లి అంబరీష్, కలిమికొండ కిరణ్, చెరుపల్లి పృథ్వీరాజ్, కర్నాటి రవి, కోమిటి రాఘవేంద్ర అనే మిత్రులు ముందుకు వచ్చి వృద్ధురాలికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పరిరక్షణ సేవా సమితి ద్వారా ఆదివారం అందజేశారు. సేవా సమితి సభ్యులు యువకులకు ధన్యవాదాలు తెలిపారు. సేవ చేసేందుకు ముందుకు వచ్చే ఎవరికైనా సేవా సమితిలో భాగస్వాములుగా చేర్చుకుంటామని సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఏలే శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాసులు, చెరుపల్లి కృష్ణ, రాపోలు వెంకటేశం, సంగేపు శ్రీను, రావిరాల అశోక్‌నేత, వర్కాల విజయ్‌కుమార్, చెరుపల్లి నరేష్, చెరుపల్లి వెంకన్న, ఏలే నరేందర్, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ధరఖాస్తు

**చిట్యాల, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**



నకిరేకల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్ ఆదివారం హైదరాబాద్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రీయ స్వయం సేవక్‌లో ప్రథమ వర్ష పూర్తి చేసుకుని భజరంగ్‌దళ్, వివిధ హిందూ సంస్థలో పనిచేశానని ధరఖాస్తు ద్వారా తెలిపారు.

## కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలను విజయవంతం చేయాలని

**నకిరేకల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) :**



హైదరాబాద్‌లోని తుక్కుగుడలో ఈనెల 17న నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు నకిరేకల్ నియోజకవర్గం నుంచి అన్ని మండలాల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహిరంగ సభలో 2023లో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేసే 5 పథకాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)**



మండలంలోని ఎనుగుదొరి గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే సామూహిక ఉత్సవాలతో సమానత్వ భావన ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మహేశ్వరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ క్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



సామూహిక సీమంతాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మహిళలకు కిట్లు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

**గరిడేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** తల్లి బిడ్డల క్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో వనితక్లబ్, ఎంపిటిసి కడియం స్వప్నవెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లి బిడ్డ ఆరో గ్యం విషయంలో కెసిఆర్ ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందన్నారు. గర్భిణి సమయం నుంచి ప్రసవం వరకు కన్నతల్లిలా ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం కిట్లు, గర్భిణీ ఆరోగ్యం పిండం ఎదుగుదల ఎప్పటికప్పుడు నమోదు చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువు జననానికి మార్గం ఏర్పడేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వనితా క్లబ్ సేవలు అద్భుతంగా ఉన్నాయని ఆయన తెలిపారు. అనేక పథకాల అమలు ద్వారా మాత శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెంచడం ద్వారా సహజ ప్రసవాలు జరిగేందుకు వైద్యాధికారులు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. మొదట వాసవి,వనిత గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్‌నేషనల్ ప్రెసెడెంట్ పాలకుర్తి గాయత్రి గుడ్‌విల్ విజిట్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె చేతుల మీదుగా పేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణి చేశారు. మహిళలకు సామూహిక సీమంతాలు, విద్యార్థుల కు నోటు పుస్తకాలు, మొక్కలు నాటే కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకోసం వినాయక మట్టి విగ్రహాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో వాసవి,వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత రత్నాకర్, కార్యదర్శి కందిబండ రమాదేవి కృష్ణమూర్తి, పోలిశెట్టి రాధిక శ్రీనివాసరావు, ఎంపిటిసి కడియం స్వప్న, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరడ్డి, పెండెం వీరయ్యగౌడ్, వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి, క్యాబినెట్ సెక్రటరి వీరెల్లి సతీష్, ఆర్‌సి జగిని ప్రసాద్, ఆర్‌ఎస్ వయిడిమర్రి సతీష్‌కుమార్, దేవరశెట్టి శంకర్, బెలిదె భరత్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఐసిడిఎస్ ఆధికారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్





**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మన ఊరు-మన ప్రభుత్వం- మన పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతచెట్టు తండాలో రూ.3.20కోట్ల అభివృద్ధి పనులకు రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. చింతచెట్టు తండాలో రూ.1.44కోట్లతో బిటి రోడ్డు పనులకు, జెత్యాతండాలో రూ.1.17కోట్లతో బిటి రోడ్డు పనులకు, చింతచెట్టు తండాలో, జెత్యా తండా, పుల్ సింగుతండాలో రూ.25లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. జెత్యా తండాలో రూ.10లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభించారు. రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 500జనాభా దాటిన తండాలను, గూడేలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో గిరిజనుల అస్థిత్వాన్ని గుర్తించి, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకులు కెసిఆర్ అన్నారు. జనాభా దామాషా ప్రకారం గిరిజన రిజర్వేషన్ 6 నుంచి 10శాతానికి పెంచడం ద్వారా గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలోని అన్ని తండాలకు సుమారు రెండువేల కోట్లతో బిటి రోడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ రాష్ట్రంలోని బంజారాల, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని సమున్నతంగా చాటిన గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. గిరిజన హితమే సర్కారు అభిమతమని వారి కోసం రిజర్వేషన్, పోడు పట్టాల పంపిణీ, బిడ్డల కోసం గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. దశాబ్దాల పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, అడవి బిడ్డలను యజమానులుగా చేశారాన్నారు. పోడు పట్టాల పంపిణీ చేయడంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన తెలిపారు. పోడు పట్టాలతో పాటు రైతుబంధు, రైతు భీమా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఏకారణంతోనైనా రైతు మృతి చెందితే రైతు భీమా పథకం ద్వారా రూ.5లక్షలు ఆ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. నిరంతరం 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ రాంబాబు, స్థానిక సర్పంచ్ నేనావత్ కైకభద్రు నాయక్, ఎంపిటిసి నేనావత్ లక్కీదాస్, రమావత్ తులసీ రామ్, రమావత్ బీమ్‌సింగ్, నేనావత్ శంకర్ నాయక్, రమావత్ రాములు, శివ, నాను, పవన్, ఎంపిడిఓ బాల్‌రాజ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంజనీర్ కార్యాలయం ప్రారంభం



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఉప కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయాన్ని ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గత కొన్ని సంవత్సరాలుగా డీఈ కార్యాలయం మోత్కూరులో లేక ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టర్‌లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున పరిస్థితులను అర్థం చేసుకుని మోత్కూరులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో డీఈఈ కార్యాలయం మోత్కూరులో ఉండడంతో సమస్యలు ఉతప్పన్నం కాకుండా ఉండేదని, ఇంజనీరింగ్ ఉపనిర్వాక కార్యాలయాన్ని మోత్కూరులో ఏర్పాటు చేయడం కోసం తన వంతుగా కృషి చేసి మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కాంట్రాక్టర్‌లు కూడా దూర ప్రాంతాలకు పోకుండా మోత్కూరులో ఏర్పాటు చేయడంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ హేమంత్ కుమార్, ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మదర్‌డైరీ డైరెక్టర్ లక్ష్మీనరసింహా, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి,వైస్ ఎంపీపీ బుష్పాక లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య, సర్పంచ్‌లు పేలపూడి మధు, జంగ శ్రీను, పాశం విష్ణు, మర్రి అనిల్‌కుమార్, మండల మహిళా నాయకురాలు డబ్బేటి శైలజ, మల్లం అనిత, ఆనందమ్మ, పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



**కోదాడ రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** నిత్యం క్రీడల సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కెఆర్‌ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అనేక మండలాల్లో క్రీడా ప్రాంగణాలు, మినీ స్టేడియాలు నిర్మించామన్నారు. ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి కొనుగోలుకు వేలాది రూపాయలు కేటాయించామన్నారు. స్కూల్ గేమ్స్, మండల గేమ్స్, కళాశాల స్థాయి గేమ్స్ నిర్వహిస్తూ ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసి వారిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రజలు సామాజిక మాధ్యమాలతో కాలం గడుపుతూ శారీరక శ్రమకు దూరంగా ఉన్నారని, క్రీడలు మేధస్సు కు విజ్ఞానం, పెంపుదలకు క్రీడల సాధన ఎంతో ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేష్, ప్రీమియర్ లీగ్ కెప్టెన్ షేక్ సిద్ధిఖ్‌లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే బౌలింగ్ చేసి క్రీడాకారులను హుషారు ఎత్తించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, దుర్గయ్య, చందా శ్రీనివాసరావు, బడుగుల సైదులు, తీగల నరేష్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఖాజా, సురేష్, అంకిరెడ్డి, జబ్బార్, ఖదీర్‌పాషా, వంటిపులి రమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బొల్లేపల్లిలో జరిగిన శ్రీకంఠ్ల మహేశ్వరస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టులోకి నీరు



హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**డిండి,ప్రభాతవార్త :** గత కొన్నిరోజులుగా ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు డిండి ప్రాజెక్టులోకి మీరు చేరుకుంటుంది. ఆదివారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి మొత్తం 20.6 నీరు చేరుకోవడంతో ఈ ప్రాంత రైతులు మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం 750 క్యూసెక్కుల వరకు ఎగువ నుంచి నీరు వస్తుందని ఇరిగేషన్ ఏ ఈ ఫయాజ్ తెలిపారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే జరుగుతుంది

-ఎంపీ బడుగు లింగయ్య యాదవ్



**వలిగొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే జరుగుతుందని అందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరిచి అభివృద్ధి పరుస్తున్నారని ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయన నిధులతో రెడ్లరేపాక, వెల్వర్తి, పులిగిల్ల, మొగిళిపాక గ్రామాలలో నిర్మించతలపెట్టిన కమ్యూనిటీహాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని మొగిళిపాక గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట ముగింపు కార్యక్రమంలో ఆయన గొర్రెల, మేకల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో రోల్ మోడల్‌గా మారిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపీ పార్టీలు అధికారం దక్కుతుందని పగటి కలలు కంటున్నారని, వారి కలలు కలలుగానే మిగిలిపోతాయని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజానీకం పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పాలననే కోరుకుంటుందని, రాబోయే ఎన్నికలలో ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసిఆర్‌నే చేస్తారని అన్నారు. దేశానికే తెలంగాణ ధాన్యాగారంగా మారిందని అన్నారు. కాంగ్రెస్, బిజెపీలను గెలిపిస్తే ఏమి చేస్తారో చెప్పాలని, వారిది ఒంటె పెదవుకు నక్క ఆశపడుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి సబ్బండ జాతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వేల కోట్లు రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటేెడ్డి, ఎమ్మె లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, చెరువు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, కీసరి సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, బోళ్ళ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు ముస్తాబైన పెద్దమ్మ గుడి

మర్రిగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి బోనాల ఉత్సవాలకు ముస్తాబైంది. పురోహితులు దంటు మనీష్‌శర్మ, పెద్ద గొల్ల మాదెం చిన్న వెంకటయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మ గుడికి చైర్మన్ సీతనర్సింహ, వైస్ చైర్మన్ వల్లెంల యాదయ్య, కార్యదర్శి అంగ యాదయ్య, నాయకులు సంతోష్ యాదవ్, కంకర్ల నర్సింహ, నక్కనగోని మల్లయ్య యాదవ్, బచ్చనగోని లక్ష్మయ్య, సీత కొమురయ్య, తొడేటి యాదయ్య, బాదె వెంకటయ్య, యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల కోసం గుడిని ముస్తాబు చేసి భారీ ఎత్తున ఆకర్షణీయంగా అలంకరించి బోనాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

## గ్రామాభివృద్ధికి, ఆలయాభివృద్ధికి తోడ్పతా

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తమ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని మండలంలోని తొండల్‌వాయి గ్రామ ప్రజలు ఆదివారం నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను ఆయన క్యాంపె కార్యాలయంలో మర్యాద పూర్వకంగ ఆకలుసుకుని కోరారు.దీనిపై ఆయన స్పందిస్తూ ఆలయ అభివృద్ధికి అదేవిధంగ ఆగ్రామాభివద్ధికి కూడా తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అర్చక పురస్కారం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో అర్చకులుగా సేవలందిస్తున్న ఉత్తరపల్లి అనంతాచారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ సేవా ట్రస్ట్ వారు ఉత్తమ అర్చక పురస్కారాన్ని అందజేయడం పట్ల ఆలయ మహాఅన్నప్రసాద కార్య నిర్వాహకులు గడగోజు సత్యనారాయణ మరియు ఆలయ కమిటి సభ్యులు అభినందనలు తెలిపారు.

## మాజీఎమ్మెల్యే వేముల పరామర్శ

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన చల్లా వాసుదేవ్ ఇటీవలి హృదయ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదివారం ఆయన నివాసానికి వెళ్ళి పమార్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మట్టిపల్లి శ్రీనివాస్ , దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, గద్దం పశుపతి, వేముల నర్సింహ్మ, దోసపాటి ప్రసాద్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, సంపత్, చల్లా సతీష్, జాల సైదులు, నర్సింహ్మ, అనిల్ , మాదాసు నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## సిరిపురంలో బోనాల పండుగ


నడిగూడెం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా బోనాలు ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని పూజలు చేపట్టారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు పండాలని ముత్యాలమ్మ దేవతను ప్రార్థించారు. ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున జనం తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో సందడి నెలకొంది.

## సిఎం రిలీఫండ్ పేదలకు వరంలాంటిది

నకిరేకల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



సిఎం రిలీఫండ్ పేదలకు వరంలాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కట్టంగూర్ మండలం దుగినవెల్లికి చెందిన అకిరా ఆనంద్‌కు రూ.5లక్షలు, చెర్వు అన్నారంకు చెందిన భాగ్యమ్మకు రూ.1.50లక్షలు, కేతెపల్లి మండలం కొప్పోలుకు చెందిన రామచంద్రుకు రూ.1.75లక్షల చొప్పున మంజూరైన సిఎం రిలీఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తు చేసుకున్న బొర్రా నవీన్

అనంతగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కోదాడ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంతగిరి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొర్రా నవీన్ ఆదివారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ప్రశ్నించిన వ్యక్తిగా ప్రజలు తనను ఆదరిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి పనిచేస్తానన్నారు. అధిష్టానం తనను గుర్తించి టికెట్ ఇవ్వాలని కోరారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలు ఆదర్శం కావాలి

మర్రిగూడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ నిజాం విముక్తి పోరాటంలో ఐలమ్మ పోరాటం అద్భుతమని కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎదురించినటువంటి వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని, ఐలమ్మ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, మాజీ ఎంపిటిసి బాలయ్య, రజక సంఘం నాయకులు కొల్కపల్లి యాదయ్య, జమ్ముల వెంకటేష్, బహుజన నాయకులు కోర సాయిరాం, స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, శ్రీనివాస్, రఘు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్టు ఫౌండేషన్ ఉత్తమ మోటివేషనల్ స్పీకర్‌గా నూనె సుదర్శన్

నిడమనూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త




అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నత విద్య, లక్ష్యసాధన, సమయపాలన, మెమొరీ టెక్నిక్స్ వంటి అంశాలపై మోటివేషన్ చేస్తూ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న నూనె సుదర్శన్ సేవలను గుర్తించిన ఇంపాక్టు ఫౌండేషన్ వారు ఉపాధ్యాయులు నూనె సుదర్శన్‌ను ఉత్తమ మోటివేషనల్ స్పీకర్‌గా గుర్తించి బివి పట్టాభిరామ్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా నూనె సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించడం తన బాధ్యతగా భావిస్తానన్నారు.

# జుమియత్ ఉలేమా సదస్సుకు తరలివెళ్లిన ముస్లింలు

*మాడ్గులపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

జుమియత్ ఉలేమా ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్టవర్ సెంటర్లో నిర్వహించిన సదస్సుకు మాడ్గులపల్లి వేములపల్లి మండలాల నుంచి ముస్లింలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఉమ్మడి వేములపల్లి మండల కేంద్రంతోపాటు తోపుచర్ల, శెట్టిపాలెం, కుక్కడం, ఆగమోత్కూరు, తదితర గ్రామాల నుంచి ముస్లిం మైనారిటీలు వందల సంఖ్యలో తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో ముస్లిం మతపెద్దలతో పాటు షేక్ ఖాసీం, షేక్ సర్దార్, షేక్ జావిద్, షేక్




మోదిన్, షేక్ యూనుస్, రహీం, అంజాద్, మగ్ధుం జావిద్ తదితరులు పాల్గొన్నారు.




# ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

## రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి

*అలగడప(మిర్యాలగూడరూరల్), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేసేందుకు అదివారం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిధులుగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్రఅగ్రోస్చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో, విద్య నేర్పనున్న గురువు విగ్రహాన్ని పెట్టుకొని సకల విద్యలు నేర్చుకున్న ఏకలవ్యుడు దక్షతకు మారుపేరు అన్నారు. గురుదక్షిణిగా తన బొటన వేలుని తృణప్రాయంగా అర్పించిన దీశాల ఏకలవ్యుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎంపి చైర్మన్



చిట్టిబాబునాయక్, చామర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ జయమ్మకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మల ముత్తయ్య, నిమ్మల రాములు, నల్లగొండ రాములు, నల్లగొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి: ఎగ్గిడి శ్రీశైలం

*ఆలేరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి దాటిన నిప్పు కణ్ణిక మహిళా ఐలమ్మ చాకలి ఆశయాలను సాదించాలని ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. చాకలి ఐలమ్మ వర్దంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అద్యక్షులు పెరపు రాములు, మల్లేల శ్రీకాంత్, ఎగ్గిడి మల్లయ్య, అంగడి ఆంజనేయులు, వల్లపు ఉప్పలయ్య, వెంకటేష్, బాల్దే రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు పండుగ సంబరాలు

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

శ్రావణ మాసం సందర్భంగా మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్లో గల ముత్యాలమ్మగుడిలో అదివారం అంగరంగ వైభవంగా భక్తులు బోనాలు సమర్పించారు. మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కలు తీర్చుకున్నారు. ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ మున్సిపల్ వైస్చైర్మన్ కుర్రా కోటేశ్వర్రావు(విష్ణు)చైతన్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వైస్చైర్మన్ మాట్లాడుతూ అలయన పునర్నిర్మాణం చేసుకొని 4 ఏళ్లుగా అమ్మవారికి ప్రతి ఏటా నిర్వహించే బోనాల పండుగ ఎంతో పవిత్రమైందన్నారు. అ ముత్యాలమ్మ తల్లీ దీవెనలు నగర వాసులపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించి బాపూజీనగర్ వాసులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పట్టణ



అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్యాదవ్, చినమల్లయ్య, కొండల్గౌడ్, ఉపేంద్ర, మొండికత్తి లింగయ్య, కిట్టు, జగదీష్, కొత్త శ్రీను, విజయ్, లింగాచారి, అంజయ్య, యాదయ్య, 30వ వార్డు కౌన్సిలర్ కుర్రా చైతన్యకోటేశ్వర్రావు, నాగలక్ష్మి, ధనమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం: ఎమ్మెల్యే

*ఆలేరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ అభివృద్ధి లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం స్తానిక మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో 1,2,4,5,12 సీడీపీ 55 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హరితహారంలో బాగంగా బృందావన కాలనీలో 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, కందుల శ్రీకాంత్, ఎర్ర దయమని, జూకంటి శ్రీకాంత్, గుత్తా శమంతకరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, మహేంద్ర యువసేన అద్యక్షులు జూకంటి వెంకటేష్, అందె భరత్, ఎస్కే మహమ్మద్, జెట్టా బాలనర్సయ్య, ఎండీ ఫయాజ్, సారాబ్, సంతోస్, మల్లేశం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*నార్కట్పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



నార్కట్పల్లి మండలం ఎనుగులదోరి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠాపన చేసిన ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పార్టీ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలలో పాల్గొన్న నాయకులలో మాజి వైస్ ఎంపిపి శిగ విష్ణు, ఉప సర్పంచ్ పాటి అచ్చిరెడ్డి, 4వ వార్డు సభ్యుడు మేడి రమేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల యాదిరెడ్డి, పన్నాల లచ్చి రెడ్డి, పులిజాల నర్సింగరావు,చింటు, పన్నాల అనిల్ రెడ్డి, చుక్క లింగస్వామి, పులిజాల లక్ష్మయ్య, పులిజాల పార్థు, మేడి సురేశ్,గ్యార గోపాల్, పులిజాల మారయ్య, గోపాల్, రమేశ్, మేడి యాదయ్య, శంకరయ్య, పులిజాల యుగంధర్, రామకృష్ణ, హరికృష్ణ, మహేశ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ వర్థంతి వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం హనుమాన్పేటలో రజక సంఘం అధ్వర్యంలో అదివారం నిర్వహించిన ఐలమ్మ 38వ వర్థంతి వేడుకలకు పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. సాగర్రోడ్లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ తన కుటుంబాన్ని పాలకులు ఎంతో ఇబ్బంది పెడుతున్నప్పటికీ లెక్క చేయకుండా ఎదిరించి పోరాడి ఉద్యమాలు చేసిన ఘనత అమెదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ఫ్లోర్లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), వివిధ సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య, కాంతయ్య, మొండికత్తి లింగయ్య, డాక్టర్ రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతుల నాగభూషణం, రజక సంఘం నాయకులు బాసాని గిరి, దుర్గయ్య, సుధాకర్, బిసి సంఘం నాయకులు లింగయ్య, వెంకన్న, జయమ్మ, బంటు కవిత, దశరథనాయక్, కళ్యాణ్, భీమరాజు, మురళీ, రాజశేఖర్, నాగరాజు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

*ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*



ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నెల 22 వరకు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షులు మేడి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన రిలే నిరాహార దీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈ నెల 18 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి, గంగరాజుమాదిగ, బొడ్డు నవీన్, మాదిగ, ములకలపల్లి రవీంద్ర, ములకలపల్లి నరేస్, మాతకుల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు అందుతున్నాయి

*మోతె, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంపిణీలో పేదలను పక్కనపెట్టి కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మోతే మండల పరిధిలోని సిరికొండ, రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామాల్లో పలు కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బీసీ, మైనార్టీ, దళితబంధు, గృహలక్ష్మీ పథకాలన్నీ బీఆర్ఎస్ కార్యకర్తలకు చెందుతున్నాయని ఆరోపించారు. మండలంలో ఇటీవల మంజూరైన సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూరియా కొరతతో రైతుల నడ్డి విరుస్తున్నరన్నారు. రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆప్షన్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి,



నాగు నాయక్, సతీష్‌బాబు, నందిగామ కృష్ణరెడ్డి, మండల శ్రీనివాస్‌గౌడ్, కోల లింగయ్య, మూర్తి, అర్వపల్లి గణేష్, యట సైదులు, గునగంటి నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయాలు కొనసాగిస్తాం

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

భూమి కొరరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కొరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 17వ తేదీ వరకు పెన్‌పహాడ్ మండలంలో అమరవీరుల స్థూపాలకకు, ఆనాటి పోరాట యోధులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనంతారంలో మామిడి సోమయ్య, చిన్ననర్సి రెడ్డి, మామిడి వెంకయ్య, పొట్లపహాడ్‌లో బడేసాహెబ్, అన్నారంలో ధనియాకుల గురవయ్య, చౌర్యాల సైదయ్య, నారాయణగూడెం మౌలాలి, దోసపహాడ్‌లో చిన్ను పాపిరెడ్డి, అనాజిపురం ఆదిరెడ్డి కృష్ణారెడ్డి, మట్టపల్లి పాపయ్య, లక్కపాక ఎల్లయ్య స్థూపాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనాజిపురంలో లక్కపాక పాపమ్మను ఎర్ర జెండా ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో 4 వేల మంది అమరవీరులు ప్రాణాలు అర్పించారన్నారు. 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టుకలు ఉందన్నారు. సాయుధ పోరాటానికి కులం, మతం రంగు పూసి హిందూ ముసిల ంల పోరాటంగా చిత్రీకరించే పనిని బిజెపి చేస్తుందన్నారు. ఆదివారం అనంతారం గ్రామం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, వ్యకాస జిల్లా అధ ్యక్షుడు ముల్కలపల్లి రాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు, గుంజా వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మి, లింగయ్య, గుర్రం అడివయ్య, కొండమీద రాములు, పీరయ్య, సోమయ్య, కొండమీద రాములు తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల ఘన ఆహారాలపై తల్లులకు అవగాహన

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

మండలంలోని దూపహాడ్ గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు శిశువులకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు ఘన పదార్థాల ఆహారం ఇవ్వాలని అవి వారి ఎదుగుదలలో ఎంతో తోడ్పడతాయని కేవలం తల్లి పాల ద్వారా వచ్చే పోషకాలు కాకుండా ఘన పదార్థాల ద్వారా కూడా వారి ఎదుగుదలకు అవసరమయ్యే పోషకాలు వారి లభిస్తాయని వారు ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు శ్వేత, దివ్య, వైష్ణవి, పుష్ప, భాగ్యశ్రీ, మనోగ్న, భాగ్యశ్రీ,



శార్వాణి, శివాని, దీపికరెడ్డి, గ్రామ ప్రజలు విజయలక్ష్మి, రేణుక, సుజాత, మానస, పద్మ, పుష్ప, దిల్షద్, కవిత, అర్చన, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ పోతురాజుల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికొక బోనాన్ని ఎత్తిన మహిళలు డిజె చప్పుళ్లతో కోలాటాల మధ్య కోలాహలంగా గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం మొక్కుల్లో భాగంగా కోళ్లను, యాటలను బలిచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరనం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామినేని పుష్పవతి కృష్ణయ్య, ఆలయ చైర్మన్ జగన్‌రెడ్డి, వసంత, ఉపసర్పంచ్ నాగయ్య, హిమకర్‌రెడ్డి, జానకమ్మ, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, నాగయ్య, శ్రవణ్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సా ్వతంత్ర సమరయోధురాలు ధనియాకుల లక్ష్మమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామరి ్శంచారు. నివాళులు అర్పించిన వారిలో రైతు సమన్వయ సమితి మండల పార్టీ విభాగం అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, జిల్లా నాయకులు కొండమీది గోవిందరావు, చీదెళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు కీర్తి వెంకటరావుగౌడ్, యువ నాయకులు గడ్డం రామకృష్ణ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మిరియాల సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కూతురు చదువుకు రూ.45వేల ఆర్థిక సహాయం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరుకు చెందిన మొక్కెర్ల మంజుల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమెతో చదువుకున్న నల్లగొండ డీవీఎం కాలేజీ మిత్రులు సైదులు, కరుణాకర్, సురేందర్‌లు, మంజుల కూతురు చదువు కోసం ఆదివారం రూ.45వేల సాయాన్ని మంజుల తల్లికి అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెంది, తల్లిదండ్రులు లేని మంజుల కూతురు ఇంటర్మీడియట్ బైపీసీలో 961 మార్కులు సాధించి ఎంబీబీఎస్ చేయాలనే లక్ష్యంతో ఉండగా విషయాన్ని తెలుసుకున్న మంజుల మిత్రులు సాయాన్ని అందించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల పార్టీ అధ్యక్షురాలు బొరెడ్డి జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో ఎను ్నకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా చాడ భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, తిరుపతి రెడ్డి, సుదర్శన్ గౌడ్, బొత రాములు, భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోతు బిచ్చు నాయక్, కార్యదర్శులుగా దొమ్మాట బాబు, కోట జహంగీర్, పిడుగు రమేష్, శ్రీశైలం యాదవ్, రాజారాం నాయక్, మల్లేష్ యాదవ్, శివా నాయక్, మైపాల్, సురేందర్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కూరెళ్ళ బాలు, ఎరుకల శేఖర్, బండారి యాదగిరి, ఎల్లేష్ యాదవ్, మండల అధికార ప్రతినిధిగా కోట సురేష్, జాయింట్ సెక్రటరీస్‌గా వరుసు బిక్షపతి, వెంకటస్వామి, కొండ బాలకృష్ణ, యాదగిరి, సురేష్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బండారి శీను, రమేష్, శ్రీకాంత్ నాయక్, నల్ల బాలకృష్ణను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగ చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*



చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారం ఉప్పలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసం దొరల గడీలపైన పోరాటం చేసిన ధైర్యా శాలినే చాకలి ఐలమ్మ అన్నారు. భూమి కోసం భుక్తి కోసం ప్రజలందరినీ మేలుకొల్పి తెలంగాణ వీర వనితగా చాకలి ఐలమ్మ పేరు తెచ్చుకున్నారని అన్నారు.

# బీఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘననివాళి

**మోత్కూరు, (ప్రభాతవార్త :**

భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం భూ స్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటాలు చేసిన బహుజన ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్‌ఎస్‌ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను ఎదురించి తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. పేదల పక్షాన నిరంతరం శ్రమించిన ఐలమ్మ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకర్గ ప్రధాన కార్యదర్శి నోముల నరేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, బీసీ సంఘం నాయకులు



అంబటి విజయ్‌కుమార్, ఎర్రబెల్లి యాదయ్య, బీసు యాదయ్య, కే.జనార్ధన్, అంజయ్య, మురళి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడును బేషరత్తుగా విడుదల చేయాలి

**భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం మండలంలోని డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మండల తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాజ్యాంగానికి విరుద్ధంగా ఏ ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రిని గవర్నర్ అనుమతి లేకుండా అరెస్టు చేస్తారని, ఇది చట్ట వ్యతిరేకమని అన్నారు. ఏపీ సీఎం జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. బేషరత్తుగా చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మీసాల నర్సింహా, ఉపాధ్యక్షులు సంధ్యమోని రాజు ముదిరాజ్, అధికార ప్రతినిధి ఆకుల సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు కుక్కలి మహేష్, పట్టణ కార్యదర్శి సుర్కంటి లక్ష్మారెడ్డి, మండల సీనియర్ నాయకులు, గౌరవ అధ్యక్షులు



భారత్ భూషణ్, మండల నాయకులు చెక్క నర్సింహా, ఊడుగు సత్యం, సన్న నాగేష్, ఎర్రంశెట్టి సతీష్, సిరిపంఠ లక్ష్మయ్య, వలందాస్ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గాధరికిషోర్‌కుమార్**

**మోత్కూరు, (ప్రభాతవార్త :**

మోత్కూరు మండలంలోని పన కంఠండ, రాగిబావి గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన గురజాల వీరస్వామి, లోతుకుంట ఎల్లయ్య, లోతుకుంట నాగమ్మ, బట్టు మహేష్, గురజాల ఎలందర్, రాంపాక రాములు, రాజు, నరేష్, గణేష్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకోబ్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు, మదర్ డైరీ డైరెక్టర్ రచన లక్ష్మీ, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పానుగుల విష్ణుమూర్తి, పనకబడ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, రాగి భావి, సర్పంచ్ రాంపాక నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, 21వ బూత్ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ పొన్నెబోయిన



మచ్చగిరి, బీఆర్ఎస్‌వై యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, నల్లబోగుల సతీష్, లోతుకుంట నాగార్జున, గురజాల నాగేష్, ఒర్సు ఇద్దయా, లోతుకుంట మత్స్యగిరి, వడ్డేపల్లి యాదగిరి, బుషిప్కాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టిక్కెట్‌కు ధరఖాస్తు చేసుకున్న తిరుమల్‌రెడ్డి

**మోటకొండూర్ (ప్రభాతవార్త:**





భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆలేరు అసెంబ్లీ అభ్యర్థిగా బీజేపీ తరపున అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దాసరి మల్లేశంకు ఆదివారం బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీలో గత 29 సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై నిరంతరయంగా ఉద్యమిస్తున్న, పార్టీ తన సేవలను గుర్తించి ఆలేరు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి పార్టీ అవకాశం కల్పిస్తుందని అశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కీర్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు రూ.1లక్ష విరాళం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్వచ్ఛందంగా రూ.1లక్ష విరాళం అందించిన ప్రవాస భారతీయులు తుమ్మల శ్రీకాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం, సభ్యులు తవిటి వెంకటేశ్వర్లు, మెట్లూరి రాజు, తొండల అనిల్‌కుమార్, కోరే మహేష్, నాతి వినయ్, లోడి మహేష్, లోడి మణికంఠ తదితరులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.





# మొగిళిపాకలో బొడ్రాయి ప్రతిష్ట ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ, (ప్రభాతవార్త :**



మండలంలోని మొగిళిపాక గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ గాలి వీస్తుందని, రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అందుకు కాంగ్రెస్ శ్రేణులు పటిష్టంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు ఎత్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్యగౌడ్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది రామరాజ్యమే పీవీ శ్యాం సుందర్‌రావ్

**వలిగొండ (ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చి రామరాజ్యం ఏర్పడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాం సుందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలోని జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా నియంతృత్వ పాలన సాగుతుందని, రాబోయే ఎన్నికల్లో నియంతృత్వ పాలనకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పి రామరాజ్య పాలనకు పట్టకట్టేందుకు బీజేపీని గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల మచ్చగిరి, సీఎన్ రెడ్డి, రావుల నరేందర్, రాజశేఖర్‌రెడ్డి, రాచకోండ కృష్ణయ్య, బచ్చు శ్రీను, మారోజు అనిల్, ఎలిమినేటి వెంకటేశం, కొత్త రాంచందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి బ్రిడ్జిపై గుంతలను వెంటనే మరమత్తులు చేపట్టాలి: అతహర్

**వలిగొండ (ప్రభాతవార్త:**

మండలంలోని వలిగొండ నాగారం గ్రామాల మధ్య ఉన్న మూసీ బ్రిడ్జిపై పడిన గుంతలను వెంటనే పూడ్చి, పూర్తి స్థాయి రోడ్డు నిర్మించాలని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అతహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నల్లగొండకు వెళ్తుండగా మూసి బ్రిడ్జిపై పడిన గుంతలను పరిశీలించి మాట్లాడుతూ.. బ్రిడ్జిపై పెద్ద పెద్ద గుంతలు ఎర్పడి, ఇసుప రాడ్డు లేచి వాహనాల డ్రైవర్లు, దెబ్బతిని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, జిల్లాలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారులు నిద్రమత్తులో ఉన్నారని, నిదురమత్తు వదిలి రోడ్లను క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబు అరెస్టును ఖండించిన టీడీపీ నేతలు

మోటకొండూరు ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించినటువంటి నేతను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కనీసం రాష్ట్ర గవర్నర్‌కి సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా నారా చంద్రబాబునాయుడుని విడుదల చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి, మండల పార్టీ నాయకులు గడ్డం అంజయ్య గౌడ్, మంగపతి, చారి, ఎడపల్లి సత్తయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న కర్రె ప్రవీణ్‌కుమార్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కర్రె ప్రవీణ్ కుమార్ ఆదివారం బీజేపీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా భజరంగ్ దళ్, విహెచ్‌పి వంటి సంస్థలలో పని చేస్తూ, హిందుత్వం కోసం పోరాటం చేస్తున్నానని, ఈ క్రమంలో ఎన్నో కేసులను సైతం ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని అన్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర బీజేపీ నాయకత్వం తనకు ఆలేరు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనకు ఆలేరు బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో పార్టీని గెలిపించడమే కాకుండా పార్టీకి పేరు ప్రతిష్టలు తీసుకువస్తానని తెలిపారు. ఈ మేరకు బీసీ బలహీన వర్గానికి చెందినటువంటి తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# హుజూర్‌నగర్‌లో వైభవంగా ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. స్థానిక ఊర చెరువు వద్ద ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లిని పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా స్థానిక బొడ్రాయి సమీపంలో కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించారు. డప్పు నృత్యాలతో సాంప్రదాయ పద్ధతిలో పట్టణంలోని ప్రముఖులు, రైతులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా ముత్యాలమ్మ తల్లిని దర్శించు కున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి తీర్థ ప్రసాదాలు, మొక్కులు చెల్లించారు. రంగు రంగుల కాగితాలతో, పట్టు చీరెలతో ఏర్పాటు చేసుకున్న ప్రభలను అందంగా తీర్చిదిద్ది, విద్యుత్ దీపాలతో అలంకరించి డిజె నృత్య ప్రదర్శనతో అత్యంత ఉత్సాహంగా ముత్యాలమ్మ దేవాలయం చుట్టూప్రభ బండ్లను తిప్పారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు





..ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని ఆదివారం ప్రముఖులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి దంపతులు, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్స్ ములకలపల్లి రాంగోపి, దొంగరి మంగమ్మ వీరారెడ్డి, గుండా ఫణి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, అమరబోయిన సతీష్, కుంట ఉపేంద్ర సైదులు, జక్కుల శంభయ్య, యరగాని గురవయ్య, వీర్లపాటి గాయత్రి భాస్కర్, కొమ్ము శ్రీను, పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్‌రావు, యరగాని నాగన్న, కోతి సంపత్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు గుండా రమేష్, వేముల నర్సయ్య, కంచర్ల అరవిందరెడ్డి, తండు ప్రసాద్, పొనుగుపాటి అశోక్ అమ్మవారిని దర్శించుకున్నారు. పోలీస్ బందోస్తు..ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్త్‌ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని సెంటర్లలో బందోబస్త్ ఏర్పాటు చేసి భక్తులు వచ్చే మార్గం ఒకవైపు, ప్రభ బండ్లు వచ్చేందుకు ప్రత్యేక రూట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ బందోబస్త్‌లో హుజూర్‌నగర్ ఎస్ఐ హరికృష్ణ, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

గుండాల ప్రభాతవార్త: మండలంలోని మాసాన్ పల్లి గ్రామానికి చెందిన పాలడుగు ఆగమల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంగ సతీష్‌రెడ్డి పరామర్శించి రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేమిడి రవికుమార్, మేందేగుజ్జుల సోమన్న, బత్తిని స్వామి, లగ్గాని నవీన్, పాలడుగు నర్సయ్య, తిరుపతి, మహేష్, సతీష్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న ఎస్.ఎం.రఫీ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎస్.ఎం.రఫీ కోదాడ కెఆర్ఆర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తూ ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ హైద్రాబాద్ వారు ప్రతి సంవత్సరం ఉత్తమ అధ్యాపకులకు ఇచ్చే అవార్డుల కార్యక్రమంలో భాగంగా ఎస్.ఎం.రఫీని ఎంపికచేశారు. శనివారం రాత్రి హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్, సరోజినినాయుడు వనిత విద్యాలయం ఆడిటోరియంలో రెడ్ క్రాస్‌సొసైటి అధ్యక్షులు మామిడి భీంరెడ్డి, మాజీ హైకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి, వసతి మహావిద్యాలయ ప్రిన్సిపాల్ డా.శోభారాణిల చేతుల మీదుగా ఎస్.ఎం.రఫీకి షీల్డ్ అందజేసి గజమాల, శాలువాతో సత్కరించారు. ఎస్.ఎం.రఫీకి ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం పట్ల కెఆర్ఆర్ కళాశాల అధ్యాపకబృందం, హుజూర్‌నగర్ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంసి బోర్డుమెంబర్ శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ విజయ్ భాస్కర్, జగన్, రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు చీకూరి లీలావతి, కల్పన దత్తా, సుప్రజలు పాల్గొన్నారు.

## దాసారం పాఠశాలలో పాముల సంచారం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: నేరేడుచర్ల మండలం దాచారం ప్రాథమిక పాఠశాలలో పాములు సంచరిస్తుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో పాములు, తరతర విషపురుగులు సంచరిస్తున్నప్పటికీ విద్యార్థులు, ఉపాధ్యాయులు గమనించలేకపోతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నట్లయితే పాఠశాలవేళకు ముందే శుభ్రపరిచే అవకాశం ఉన్నందున పాములు, విష పురుగులను గమనించే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నా మని ఒకవైపు చెపుతున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష పురుగులతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు, విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

# ఘనంగా ఐలమ్మ వర్ధంతి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద రజకసంఘం, బహుజన సమాజ్‌పార్టీ, అరిబండి భవన్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేరు వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెచిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు, నాయకులు చిలకరాజు శివ, విజుమూరు రాములు, సులువ యాదగిరి, సుబ్బుగౌడ్, సతీష్, నాగయ్య, రజక సంఘం నాయకులు వల్లంకొండ హరిబాబు, కొమ్మరాజు వెంకట్, తిరుపతయ్య, కొమ్మరాజు గణేష్, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కె.నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్.కె.హాఫీజ్, వేముల శివ, పొట్టి నాయక్, బిఎస్‌పి ఆధ్వర్యంలో..రాపోలు నవీన్‌కుమార్, ఉపేందర్, నరసింహారావు, రామస్వామి, నాగారు్జున, వెంకటేశ్వర్లు, లక్ష్మి, నవీన్‌కుమార్, వీరాంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బహుజన చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*

తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రజక సంఘం జిల్లా నాయకులు పూసెపల్లి శ్రీనివాస్ ఆధ్వరర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములపై రజాకార్లపై ఉక్కు పిడికిలి బిగించిన తెలంగాణ వీర వనిత సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రంథాలయంలో చైర్మెన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో



పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గునిగంటి సంతోష్‌గౌడ్, బత్తుల జలందర్, బీరపూల నారాయణ, వెంకటనారాయణగౌడ్, ఆకారపు భాస్కర్, రవికుమార్, పరమేష్, వెంకటేష్, రజక సంఘం నాయకులు రాములు, నరేష్, అంజయ్య, నర్సయ్య, సాయికిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండాలి

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*

ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డ కలిగి ఉండాలని బిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌చర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో బిఆర్ఎస్‌కెవి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ భీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ కృషి చేస్తున్నారని అన్నారు. సంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులందరు కూడా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కలిగి ఉండాలని అదేవిధంగా వ్యాలిడిటి అయిపోయిన వారు రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు. మండలంలో నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేసిన ఘనత మన ఎమ్మెల్యేదేనని అన్నారు. బిఆర్ఎస్‌కెవి యూనియన్ అన్నది కార్మికుల పక్షంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేస్తుందని అన్నారు. కార్మికులందరు కూడా సమిష్టిగా యుద్ధ ప్రాతిపదికన పనిచేసి యూనియన్



బలోపేతానికి తోడ్పాడాలని అన్నారు. అక్టోబర్ 1న జరగబోయే కార్మిక ఆత్మీయ సమావేశానికి అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మట్టపల్లి కవిత, గ్రామశాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, ఉప సర్పంచ్ పరమేష్, బిఆర్ఎస్‌కెవి మండల ఉపాధ్యక్షులు సోమేష్, కె.సోమేష్, మండల భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు బొంకూరి శ్రీను, గ్రామ కార్మిక విభాగం అధ్యక్షుడు గుడిపాటి సైదులు, ప్రధాన కార్యదర్శి వెంకటనర్సు, భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పథకాలుగానే మిగిలిపోతున్న సంక్షేమ పథకాలు

*నూతనకల్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం పథకాలను బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడిన వారికి ఇవ్వడం హేయమైన చర్య అని పేదలందరికి వర్తింపజేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు దేశోజు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకోని అన్ని పార్టీలలో లేదా గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 13న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను దళితులు, బిసిలు, మైనార్టీలు, పేదలు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రమేష్, శ్రీను, సౌనయ్య, పి.శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తి

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*



చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాటి నిజాం ప్రభువులకు భూస్వాములకు వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాటం చేసిన వీరవనిత అని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, సుదర్శన్, అంతయ్య, ఉప్పలయ్య, వెంకన్న, ముత్తయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*నూతనకల్ 10 ప్రభాతవార్త*



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాల కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు నర్సయ్య, మల్లయ్య, హుస్సేన్, శంకర్, చిరంజీవి, శ్రీను, పిచ్చయ్య, లింగయ్య, మహేష్, వెంకటేష్, వెంకన్న, అశోక్, లింగయ్య, శ్రీరాములు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా మిర్యాల నర్సయ్య

*నూతనకల్ 10 ప్రభాతవార్త*

భారత వికలంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన మిర్యాల నర్సయ్య ఆదివారం నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో నూతనకల్ మండల అధ్యక్షుడిగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నూతనకల్ మండలంలోని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి కృషి చేస్తానని త్వరలో మండలంలో అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# తుంగతుర్తి




## అంజయ్య కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం

*నాగారం 10 ప్రభాతవార్త*



నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన బొజ్జ అంజయ్య(45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం తనతో పాటు వర్ధమానుకోట ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరం 10వ తరగతి చదివిన స్నేహితులు ఆదివారం ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 60 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరెల్లి, రవిందర్‌రెడ్డి, వేణుశాస్త్రి, వెంకటనారాయణ, సోమన్న, పరుశరాములు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, వేణు, నాగయ్య, రాంబాబు, హరినాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న పూలమ్మ

*నాగారం 10 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయదలచుకున్న అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టగా ఆదివారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ తుంగతుర్తి నియోజకవర్గం నుండి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆమె వెంట బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాము యాదవ్, ఝాన్సీరెడ్డి, పేరాల సోమయ్య, ప్రవీణ్, రాములు, ఎల్లచారి, అంజయ్య, అనిల్ తదితరులు ఉన్నారు.

## లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటు

*నూతనకల్ 10 ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లసింగారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరికంటి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతికకాయానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షులు పల్స లింగయ్య, తీగల గిరిధర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సువర్ణ సత్యనారాయణ, అశోక్‌రెడ్డి, కృష్ణ, విద్యాసాగర్‌రావు, అంబేద్కర్, రాజలింగం, అశోక్, గణేష్, బుచ్చిబాబు, లింగయ్య, మంతెనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెలే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకుడు సురబి నవీన్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా చాకలి ఐలమ్మ అని భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, బిసిసెల్ టౌన్ అధ్యక్షుడు పిప్పెర శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, కౌన్సిలర్లు మన్నెఖాన్, కిషోర్, పురుషోత్తం, నర్సాగౌడ్, పూదరి సుధకర్, వన్నెల శశి, శ్రీను, లక్ష్మణ్,నర్సయ్య, 4 రజక సంఘల సభ్యులు, బిఆర్ఎస్, బిజెపి, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్‌లో రజక యువజన కమిటి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘన నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మైసారెడ్డి, రజక కమిటి అధ్యక్షుడు బింగిసారపు రాజేంధర్, రాజు, సురేష్, దినేష్, రాకేష్, కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో...

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ జన సమితి మండల



అధ్యక్షుడు కంతి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు కళాల ప్రవీణ్, తిరుపతిచారి, లింగారెడ్డి, కొక్కు ప్రవీణ్, అంగరి మల్లేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో....

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని చాకలి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, పద్మశాలి సంఘ అధ్యక్షుడు సిరిపురం రవీంధర్, మోర సతీష్, రజక సంఘ అధ్యక్షుడు వేములవాడ లక్ష్మినర్సయ్య, సందగిరి పెద్దరాజం, ధనకంటి స్వామి, నర్సయ్య, వెంకటలక్ష్మి, చందనగిరి రాజు, రాజమణి, సునీల్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల కార్పొరేషన్ 500కోట్ల నిధులతో ఏర్పాటు చేయాలి

### -సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద చెన్నమనేని శ్రీనివాసరావు, గల్ఫ్ జెఎసి అధ్యక్షుడు గుగ్గిల్ల రవిగౌడ్, చెరుకు రైతు ఉద్యమకారుడు మామిడి నారాయణరెడ్డిలతో గల్ఫ్ బాధితుల వందరోజుల దీక్ష గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల నిధులు కేటాయించాలన్నారు. టిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. గత ఎనిమిదిన్నర సం.ల పాలనలో 1800 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్‌దేశాలలో మృతి చెందారాని ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీస్‌స్టేషన్‌లో శవపేటికల రిజిష్టరే సా క్ష్యమన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ఉపాధి లేకే ఎక్కువ మంది యువత గల్ఫ్ బాట పడుతున్నారాని అందులో కోరుట్ల నియోజకవర్గ యువతే ఎక్కువగా ఉందని అందుకు కారణం ముత్యంపేట షుగర్



ఫా ్యక్టరీ మూతపడటం ఒక కారణమని తెలిపారు. ఇప్పటికైనా గల్ఫ్ సంక్షేమ నిధి ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితుల కుటుంబాల బాధితులను ఆదుకోవాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ బాధిత కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసుకున్న బిజెపి నాయకులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భాగ్యనగర్ నాంపల్లి పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామమైన రాంచంద్రంపేటకు చెందిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తులు ఆదివారం సమర్పించారు. అలాగే మండలంలోని వెంపేటకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకుడు మారంపల్లి శ్రీనివాస్ సైతం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి



పట్టణాద్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు మన్నె గంగాధర్, ఏలేటి నరేంధర్‌రెడ్డి, కిషోర్, తదితరులుపాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా ఎంపి అర్వింద్ బిజెపి కండువ కప్పి లింగారెడ్డిని ఆదివారం బిజెపిలోకి ఆహ్వానించారు. గతంల కాం గ్రెస్ నుండి జడ్పిటిసిగా గెలుపొందిన లింగారెడ్డి....ఆ తర్వాత ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వెంట బిజెపి నాయకులు నరేంధర్‌రెడ్డి, బొడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పాతదాం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల చిన్నారెడ్డి నియమకమయ్యారు. ఆది వారం నూతనంగా నియమకమైన చిన్నారెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, ప్రసార కమిటి చైర్మెన్ మదుయాస్కికి, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కి, టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావుక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేసిన లయన్స్‌క్లబ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా దెబ్బతిన్న 15మంది నిరుపేద కుటుంబాలకు 25కెజిల బియ్యం బస్తాలను, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను, దుప్పట్లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, సబ్యులు రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, రాడె ఆశోక్, నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, పుప్పాల నర్సయ్య, అలిశెట్టి మోహన్, పుప్పాల నర్సయ్య, జక్కా దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్‌పల్లి గ్రామంలో మల్లన్న ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ఆది వారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇట్టి కార్య క్రమానికి సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధినేత చెన్నమనేని శ్రీనివాస రావు, బిజెపి నియోజకవర్గ నాయకులు జెఎన్.సునీత, సురభి నవీన్‌లు హాజరవ్వగా వారిని మల్లన్న ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సరిత కమలాకర్, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, ఉపసర్పంచ్ లత గంగాధర్, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు గడ్డం నవీన్, గంగారెడ్డి, సురేష్, శంకర్, లక్ష్మారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో దొంగల కలకలం

- మూడు రోజులు గడువకముందే మరోదొంగతనం
- ఊరికి వెళ్ళే మండలవాసులు సమాచారం ఇవ్వండి.. ఎస్సై విక్రంరెడ్డి



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : పోచంపల్లి గ్రామానికి చెందిన మద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన కుటుంబసభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి చిమిర్యాల గ్రామంలోని తన బంధువుల ఇంటికి ఫంక్షన్ వెళ్ళారు. తిరిగి సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళం పగులకొట్టి ఉండడం గమనించారు. వెంటనే ఇంట్లోకి ప్రవేశించి అల్మారాలో చూడగా 7 తులాల బంగారం, పెద్ద సైజు నక్లెస్, 3 జతల చెవిపోగులు కలిపి సుమారు 1.5తులాల బంగారం, రెండు జతల వెండి పాదరక్షలు (25తులాలు), నికర నగదు రూ.40వేలు కనిపించలేదని, గుర్తు తెలియని నిందితులపై ఆ ఆభరణాలను చోరికి పాల్పడ్డారని తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై విక్రంరెడ్డి తెలియజేశారు. అదేవిధంగా గత గురువారం మధ్యాహ్నం జిబ్లాక్‌పల్లి గ్రామానికి చెందిన చిలుకూరి లక్ష్మమ్మ అనే వృద్ధురాలి మెడలోని బంగారు త్రాడును ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి అపహరించాడు. మూడు రోజులు గడువకముందే మరొక దొంగతనం మండలంలో చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. 24 గంటలు పహారా కాస్తున్నారు. అనుమానితులను ఆరా తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రంరెడ్డి మాట్లాడుతూ .. మండల ప్రజలు ఏ రోజు నుండి ఏ రోజు వరకు ఊరికి వెళ్తున్నారో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసు బీట్ పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దొంగతనాలను అరికట్టడంలో భాగంగా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సాధ్యమైనంత వరకు విలువైన వస్తువులను, ఆభరణాలను తమ ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## రైతులకు అందుబాటులో యూరియా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

ప్రభాతవార్త, సూర్యాపేట : రైతులకు అవసరానికి తగ్గట్లుగా యూరియా జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా, ఎరువుల విషయమై సమీ క్షించారు. ఏవోలు, ఏఈవోలు అందుబాటులో ఉండి యూరియా సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల అవసరం మేరకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు మంత్రి జగదీష్‌రెడ్డి కృషితో తెప్పించడం జరిగిందని మరో 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. సిబ్బంది అవగాహన లోపంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని, జిల్లాలో యూరియా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు రైతులకు అందుబాటులో ఉండి యూరియా సరఫరా జరిగేలా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పలు మండలాల వ్యవసాయశాఖ అధికారులకు నోటీసులు జారీ చేయాల్సిందిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డిఎం జ్యోతి, జగ్గునాయక్, వాసు, స్వర్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కల్మల్‌చెర్వులో ట్రాక్టర్ పల్టీ

మొదటి పేజీ తరువాయి



ప్రమాదంలో కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల మనీషా(24), ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడకు చెందిన గొలి చం ద్రమ్మ(50) అనే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ముత్యాలమ్మకు పూజలు నిర్వహించి వన వానం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల సైదులు కుటుంబం గ్రామశివారులో ఉన్న తమ పొలంవద్దకు వెళ్లి పండుగ జరుపుకుని గ్రామానికి బయలుదేరారు. గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న పొలాల్లోకి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ పడిపో యిన సమయంలో వర్షం వస్తుంది. ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, వీసాల ఫాతిమా, లింగాల మల్లేశ్వరి అనే ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఫా తిమా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన విషయానిన ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు, పోలీసులు చేరుకుని క్షతగా త్రులకు సహాయ సహకారాలు అందించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. మృతిచెందిన వారి ని పోస్టుమార్టం నిమిత్తం హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

**కల్మల్‌చెర్వులో విషాదచాయలు ;**

గ్రామంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్న సందర్భంగా పొలం వద్దకు వెళ్లి అక్కడే వండుకుని భోజనాలు చేసి సంతోషంగా గడిపి ఇంటికి వస్తున్న సమయంలో ట్రాక్టర్ ప్రమాదానికి గురై ఇద్దరు చనిపోవటంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈప్రమాదంలో చనిపోయిన మనీషాకు ముగ్గురు ఆడపిల్లలు ఉండటం, మరో మహిళ పక్క రాష్ట్రంలోని గుడివాడ నుంచి పండుగకు కల్మల్‌చెర్వుకు వచ్చి ఈప్రమాదంలో చనిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరై విలపించారు. 5నిమిషాలు అయితే ఇంటికి చేరుకునే వాళ్లు అనంతలోకాలకి వెళ్లటం అప్పటిదాకా సంతోషంగా గడిపి వచ్చిన వారికి భోజనాలు పెట్టిన మహిళలు ఊహించనివిధంగా ప్రమాదంలో చనిపోవటంతో కుటుంబసభ్యులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేకాక ఈప్రమాదంలో మరో ఇద్దరి పరి స్థితి సీరియస్‌గా ఉంది. అదృష్టవశాత్తు ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న మరో 11మంది స్వల్ప గాయాలతో బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు. ట్రాక్టర్ చెరువు కట్ట కు పొలాలున్న వైపుకు పడటంతో ప్రమాద తీవ్రత తక్కువగా ఉందని, మరోవైపు ఉన్న చెరువులో పడితే మృతుల సంఖ్య ఎక్కువగా ఉండేదని అదృష్టవశాత్తు ట్రాక్టర్ చెరువుకట్టకు పక్కనే ఉన్న పంట పొలాల్లో పడటంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

# కరెంటు కష్టాలు తీరవా..

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తమ గ్రామంలో నెలకొన్న కరెంటు కష్టాలు తీరవా అని మండలంలోని కొండపాకగూడెం, షేరుబావి గూడెం గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక వైపు నిరంతర విద్యుత్ సరఫరాతో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణలో గ్రామాలలో ప్రజలకు తీరని కష్టాలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజు రాత్రి పూట సింగిల్ ఫేస్ కరెంటు కారణంగా చిన్న గాలి వచ్చినా వర్షం కురిసినా రాత్రంతా చీకట్లోనే గడుపవలసిన దుస్థితి ఏర్పడింది.అసలే వర్షాకాలం అందునా రాత్రివేళ కరెంటు లేకపోవడంతో ఇళ్ళలో ఉంటాలంటేనే చాలా కష్టంగా మారిందని గ్రామ ప్రజలు తమ వ్యతలను తెలుపుతున్నారు.ఉదయమంతా పనులకు వెళ్ళే సమయంలో కరెంటు సరఫరా ఇచ్చి రాత్రిళ్ళు నిలిపివేయడంతో చిన్న పిల్లలకు , పెద్దవారికి అందరికీ ఇబ్బందులు ఎతదురవుతున్నాయని ఎన్ని సార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎటువంటి చర్యలు చేపట్టడంలేదని , తమ పరిస్థితిని అర్థం చేసుకుని అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

# సినీపక్కీలో దొంగతనం

మాయమాటలతో వృద్ధురాలిని మరిపించి పుస్తెలతాడు అపహరణ



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : భూధాన్‌పోచంపల్లిలో మండలంలో ఆదివారం సినీ పక్కీ పక్క వ్యూహం మేరకు వృద్ధురాలి వద్ద పుస్తెలతాడుకు ముగ్గురు దుండగులు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే 60 సంవత్సరాలు గల పోతగళ్ళ పాపమ్మ తన భర్త ఎట్టయ్య తెలిపిన కథనం ప్రకారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో హోటల్‌లో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వెంట నడిచి పాపమ్మ భుజాన్ని తట్టి నిన్ను పోలీసులు పిలుస్తున్నారు అని చెప్పి ఒక వ్యక్తి వద్దకు తీసుకెళ్లారు. అమాయక వృద్ధురాలు నిజమే అని నమ్మింది. ఆమె ఎదురుగానే పక్కన నిలిచున్న మూడో వ్యక్తి రెండో వ్యక్తితో మాట్లాడుతూ ఆఫీసుకు వెళ్ళేటప్పుడు బంగారు చైన్‌లు మెడలో వేసుకోవద్దని దొంగలు చోరీ చేస్తున్నారని చెప్పి దొంగ మెడలో రోల్‌గోల్డ్ చైన్ తీసి పేపర్‌లో చుట్టి అతని బ్యాగ్‌లో వేశారు. దొంగలు వృద్ధురాలను కూడా మెడలో గొలుసు వేసుకోవద్దని చెప్పి నమ్మించి మోసం చేసి బాధిత మహిళ మెడలోని 3 తులాల బంగారం గొలుసు తీసి పేపర్‌లో చుట్టి కళ్ళుగప్పి మాయ చేసి ఇసుకతో కట్టిన పేపర్ ముడిని కొంగులో కట్టాడు. ఇంటికెళ్ళి దాచుకో అని చెప్పి గొలుసుతో దొంగలు పరారయ్యారు. బాధిత వృద్ధురాలు అనుమానంతో కొద్ది దూరం వెళ్ళి కొంగుముడి విప్పి చూసే సరికి పేపర్‌లో ఇసుక ఉంది. దీంతో లబోదిబోమని అరిచింది. విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే ఏసీపీ మొగులయ్య, సీ.ఐ మహేష్, స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైం భువనగిరి ఏఎస్సై నజీబ్, పీసీ మహేష్‌లు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత వృద్ధురాలితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొంగలను పట్టుకుని పుస్తెలతాడు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. సమీపంగా దుకాణాల్లో ఉన్న సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తూ విచారణ చేపట్టారు.



## బాలుడి ప్రాణం ఖరీదు రూ. 10 లక్షలు

నాంపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జాన్‌తండా గ్రామానికి చెందిన రమావత్ రత్య సాలీ దంపతుల కుమారుడు జశ్వంత్(13) రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఆదివారం బాలుడు తాతతో కలిసి స్కూటీ నడుపుతూ మండల కేంద్రంలోని శ్రీనివాస ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చాడు. బాలుడికి ఆసుపత్రిలో ఉన్న ఆర్ఎంపి కృష్ణ ఇంజెక్షన్ నరానికి ఇవ్వడంతో తాత ముందే ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణం వదిలాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో చుట్టు ఉన్న తండాలలో ఉన్న గిరిజనులు సైతం బాలుడి మృతదేహం వద్దకు చేరుకున్నారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దమనుషుల సమక్షంలో బాధిత కుటుంబానికి రూ. 10 లక్షలు పరిహారం అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.